


# విజయభాను

విశాఖపట్నం, బుధవారం 12-07-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 239 పేజీలు : 08 వెల : 1 రూపాయి



# ఉత్తరాది రాష్ట్రాల్లో జల విధ్వంసం

## ఉప్పొంగుతున్న నధులు..
## ఉత్తరాఖండ్‌లో రహదారుల మూసివేత
## పంజాబ్‌లో పాఠశాలలకు సెలవులు

న్యూఢిల్లీ : ఉత్తర భారతం భారీ వర్షాలతో అతలాకుతల మవుతోంది. యమునా నది 206 మీటర్లకు మించి, ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఢిల్లీలో రహదారులు జలమయం కావడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లే కనిపిస్తున్నాయి. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలపై తాత్కాలికంగా నిషేధం విధించారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 37కు చేరింది. హిమాచల్ ప్రదేశ్ ఈ వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతింది.

అకస్మాత్తుగా సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రెండు రోజుల్లో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో తొమ్మిది మంది, రాజస్థాన్‌లో ఏడుగురు, ఉత్తర ప్రదేశ్‌లో ముగ్గురు మరణించారు. ఢిల్లీలోని యమునా నదితోపాటు అనేక నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లోని నగరాలు, పట్టణాల్లో రోడ్లు జలమయమయ్యాయి, రహదా రులు, నివాస ప్రాంతాలు మోకాలి లోతు నీటిలో చిక్కుకున్నాయి. ఆదివారం విపరీతంగా వర్షాలు కురియడంతో అధికార యంత్రాంగం ఈ పరిణామాన్ని నివారించలేక పోయింది. నాలుగు ఉత్తరాది రాష్ట్రాల్లో 39 జాతీయ విపత్తు స్పందన దళాలు బృందాలను మోహరించారు. పంజాబ్‌లో పద్నాలుగు, హిమాచల్ ప్రదేశ్‌లో పన్నెండు, ఉత్తరాఖండ్‌లో ఎనిమిది, హర్యానాలో ఐదు బృందాలు పని చేస్తున్నాయి. అమర్‌నాథ్ యాత్రికులకు ఇబ్బందులు

జమ్మూలో ఏడు తరువాయి 2లో..

# ఆర్టికల్ 370పై సుప్రీం కీలక నిర్ణయం..!

## ఆగస్టు 2 నుంచి రోజువారీ విచారణ..!




ఢిల్లీ: 370ఎ జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారించింది. ఆగస్ట్ 2వ తేదీ నుంచి పిటిషన్లపై విచారణను ప్రారంభించనున్నట్లు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేసింది. అలాగే రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ ఆయా పిటిషన్లను విచారించనున్నది. అయితే, ఎవరైనా పిటిషన్లపై వాదనలు వినిపించాలనుకున్నా, అభిప్రాయాలు చెప్పాలన్నా ఈ నెల రాతపూర్వకంగా సమాచారం ఇవ్వాలని సీజేఐ కోరారు. ఆ తర్వాత మాత్రం ఎలాంటి అభ్యర్థనలు స్వీకరించబోమన్నారు. 2019, ఆగస్ట్ 5న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో జమ్మూ అండ్ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎలను రద్దు చేసింది. రాష్ట్రం హోదాను తొలగిస్తూ జమ్మూకశ్మీర్, లఢఖ్‌గా విభజించింది. ఆ తర్వాత పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టగా.. రాష్ట్రాన్ని విభజించడానికి జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి ఆమోదం లభించింది. అయితే, జమ్మూ తరువాయి 2లో..

# సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు : ఏడుగురు మృతి



ప్రకాశం: ప్రకాశం జిల్లాలో సోమవారం అర్ధరాత్రి దాటాక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దర్శి సమీపంలో సాగర్ కాల్వలోకి పెళ్లి బృందం బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు. బస్సు పొదిలి నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 35 నుంచి 40 మంది ఉన్నట్లు సమాచారం. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి తరువాయి 2లో..

# ఈడీ చీఫ్ పదవీకాలం పొడిగింపు చట్టవిరుద్ధం

## : సుప్రీం స్పష్టీకరణ



ఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్ సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలం పొడగింపుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ మేరకు పొడిగింపు చట్టవిరుద్ధమని ప్రకటిస్తూనే.. జులై 31వ తేదీ వరకు ఆయన పదవిలో కొనసాగవచ్చని మంగళవారం కేంద్రానికి తెలిపింది. ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేసే ఈ జాతీయ సంస్థ చీఫ్ బాధ్యతలను 2018 నవంబర్‌లో ఎస్‌కే మిశ్రా చేపట్టారు. అయితే రెండేళ్లకే తరువాయి 2లో..

# పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్



అమరావతి, (విజయభాను న్యూస్) : ప్రైవేటు సహా అన్ని రకాల పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని చేసిన చట్టాలను మరింత సమర్థంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏర్పాటైన, నిర్మాణంలో ఉన్న, రాబోతున్న పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సూచించారు. చట్టం అమలు జరుగుతోన్న తీరుపై కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని.. ప్రతి 6 నెలలకు ఓసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రైతుల నుంచి పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే సంస్థలు ఏవైనా.. కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు.

ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం మంత్రివర్గ సమావేశం దృష్ట్యా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి తీసుకొచ్చిన ప్రతిపాదనలకు సీఎం ఆమోదముద్ర తరువాయి 2లో..

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లు



లక్నో: వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి రాళ్లు రువ్విన ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. గొరఖ్‌పూర్-లక్నో సెమీ హైస్పీడ్ రైలును లక్ష్యంగా చేసుకుని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాళ్లు విసిరారు. 550 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన ఈ రైలు శనివారం మినహా వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుం ది. రాళ్లు రువ్విన ఘటనలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కోచ్ నెంబర్ సీ1, సీ3 ఎగ్జిక్యూటివ్ కోచ్ అద్దాలు పగిలాయి. అయితే, ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదు. గతంలోనూ పలు రూట్లలో ఏడుసార్లు ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. జూలై 5న కర్ణాటకలోని చిక్కమగళూరులోని కదూర్-బీరూర్ మధ్య బెంగళూరు-ధార్వాడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌పై అగంతకులు రాళ్లు రువ్వారు. సీ5 కోచ్ నెంబర్ 43, 44, ఈసీ-1 కోచ్ టాయిలెట్‌పై రాళ్లు రువ్వడంతో ఔటర్ గ్లాసులు దెబ్బతిన్నాయి. ఎవరూ గాయపడలేదు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డెంగ్యూ అదుపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున.



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జి.వి.యం.సి కమిషనర్ సాయికాంత్ వర్మ తో కలసి వైద్యారోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా) పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా మన చుట్టు పక్కల ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూల కుండీలు, కొబ్బరి బొండాలు, టైర్లు, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ దోమ మంచినీటిలోనే పుడుతుందని సాయంత్రం వేళ ప్రజలు కిటికీలు మూసుకోవాలని లేదా దోమ తెరలు వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎ.ఎన్.ఎం లు, ఆశాలు, సచివాలయ సిబ్బందితో పాటు వాలంటీర్లను భాగస్వాములుగా చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేయించి డెంగ్యూను వ్యాప్తి చేసే దోమ లార్వాలను నిర్మూలించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నిర్మూలనకు అవసరమైన సిబ్బంది తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని జివియంసి అధికారులకు తెలియజేసారు. వర్షాల సమయంలో నీటి నిల్వలు ఎక్కువ ఉండకూడదని, వర్షం పడిన మరుసటి రోజున ముఖ్యంగా ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన నీటి నిల్వలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పై కప్పు భాగంలో నీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాబోయే నాలుగు నెలలు చాలా కీలకమని, క్షేత్రస్థాయి సిబ్బందితో తరుచూ సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించుకొని జిల్లాలో ఎటువంటి డెంగ్యూ, మలేరియా కేసులు నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి తరువాయి 2లో..



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ పీఎంపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11 కెవి పీ ఎం పాలెం సబ్ స్టేషన్ లో గల 11 కెవి ఎచ్చిసిఎల్ ఫీడర్ మరమ్మత్తు పనులు మరియు ఫీడర్ కు సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు, లైన్ మెయింటెనెన్స్ కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సౌండ్ & సౌండ్ లేఅవుట్, ఎచ్చిసిఎల్ లేఅవుట్, షుగర్ కెన్ లేఅవుట్, గాయత్రి నగర్, దుర్గలమ్మ గుడి ఏరియా తదితర ప్రాంతాలల్లో జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసురావు ఆదేశాలు మేరకు విద్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించవలసిందిగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీల అరెస్టులు గర్హనీయం

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విశాఖ జిల్లాలో అంగన్వాడీలు చేపట్టిన 36 గంటల మహాధర్నా చేపట్టిన అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు గర్హనీయం. సానుకూలంగా స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరికాదు. ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలను బలహీనపర్చే కుట్రలకు స్వస్తిచెప్పి బలోపేతానికి చర్యలు చేపట్టాలి. తక్షణమే 11 డిమాండ్లు పరిష్కారానికి చొరవచూపాలి.

# షేర్ మార్కెట్ పేరుతో 4 కోట్లకు కుచ్చుటోపి

## – 19 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు

## – దర్యాప్తు చేపట్టిన ఎంవిపి పోలీసుల




మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : మహా విశాఖ నగరంలో నేరాలు రోజుకో రీతిన వెలుగుచూస్తున్నాయి. వైట్ కాలర్ నేరగాళ్లు ఎవరు ఊహించని విధంగా విభిన్న రీతుల్లో నేరాలకు పాల్పడు తున్నారు. ఇప్పటివరకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, చిట్ ఫండ్స్ పేరుతో చీటింగ్ లు ఇలా పలు రకాల నేరాలను చూసాం. కాగా తాజాగా నగరంలో జరిగిన ఓ మోసపూరిత సంఘటనలో 19 మంది ఓ ప్రబుద్ధుడు చేతిలో దారుణంగా మోసపోయారు. వివరాల్లోకి వెళితే..... నగరంలోని సత్యం జంక్షన్ లో ఈక్విటీ నాక్స్ అనే పేరుతో జారండ్ కి చెందిన రాహుల్ సింగ్ అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ కార్యాలయాన్ని తెరిచాడు. తాను షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి అత్యధిక లాభాలు సంపాదిస్తున్నానని అందర్నీ నమ్మించాడు. విశాఖలో ఉన్న బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్( బి ఎన్ ఐ) లో చేరి వేరువేరు వ్యాపార రంగాల్లో ఉన్న పలువురుతో మంచి పరిచయాలు ఏర్పరచుకున్నాడు. తన కార్యాలయానికి అందర్నీ ఆహ్వానించి , షేర్ మార్కెట్లో తాను సంపాదిస్తున్న లాభాలు గురించి నమ్మ పలికాడు. మీరు కూడా మీ సేవింగ్స్ సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా పెడితే మంచి లాభాలు వస్తాయని వారందరినీ నమ్మించి లక్షల్లో పెట్టుబడులు పెట్టించాడు. తొలుతగా నూటికి మూడు రూపాయలు వడ్డీ చొప్పున రిటర్న్ ఇచ్చి వారిలో రెట్టింపు నమ్మకాన్ని సంపాదించుకున్నాడు. దీంతో సుమారు 19 మంది రాహుల్ సింగ్ కు మూడు నుంచి నాలుగు కోట్లు పెట్టుబడులుగా ఇవ్వడం జరిగింది. ఇదంతా జరిగి మూడు నెలల వ్యవధి అయ్యింది. ఈ మధ్యకాలంలో ఎవరైతే పెట్టుబడులు పెట్టారో వారికి నెల నెల ఇవ్వాల్సిన లాభాలు ఇవ్వడంలో జాప్యం చేస్తూ వచ్చాడు. ఎందుకు ఇలా జరుగుతుందని వారు ప్రశ్నించగా తాను ముంబైలో ఉన్న ఛాయిస్ స్టాక్ ఎక్స్చేంజ్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నానని, ఈ పెట్టుబడులన్నీ వారికి ఇవ్వడం జరిగిందని చెబుతూ తాత్సారం చేశాడు. ఇదిలా ఉండగా గత నెల 16వ తేదీన షేర్ మార్కెట్ పని మీద కలకత్తా వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన రాహుల్ సింగ్ ఇప్పటివరకు తిరిగి విశాఖ నగరానికి రాలేదు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెల్ స్విచ్ ఆఫ్ వస్తుంది. నగరం లోని పంజాబ్ హోటల్ జంక్షన్ దారి జ్యోతి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న అపార్ట్మెంట్ ఫ్లాట్ కు తాళాలు వేసి అతడి భార్య జార?ండ్ వెళ్లిపోవడం జరిగింది. ఆఫీసుకు కూడా తాళాలు వేసి ఉండడంతో చేసేదేమీ లేక బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం పోలీసు సమావేశం మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిసిపి క్రైమ్ జి నాగన్న కలిసి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఎంవిపి పోలీస్ స్టేషన్ సిఐ మల్లీశ్వరరావును కలిసి బాధితులంతా తమ గోడును విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కు స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టులకు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి




విజయనగరం (విజయభాను న్యూస్): జిల్లాలో ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులైన తోటపల్లి, తారకరామ తీర్ధ సాగర్, బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి ప్రాజెక్టులకు అవసరమగు భూ సేకరణ ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి భూ సేకరణ అధికారులకు ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ లో భూ సేకరణ పై జేసి మయూర్ అశోక్ తో కలసి సమీక్షించారు. తోటపల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ప్యాకేజి 2 పనులు ప్రారంభం అయ్యాయని, అయితే తెర్లాం లో డి.పట్టా భూముల సమస్య ఉందని చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్ రావు కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మలత ను వివరాల పై కలెక్టర్ ఆరా తీసారు. ఎంత మంది రైతుల నుండి ఎంతెంత భూమి తీసుకుంటున్నదీ , భూములు ఇస్తున్న రైతులకు ఇచ్చే పరిహారం ఎంత అనే అంశాల పై రైతులకు వివరాలనురాత పూర్వకంగా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చెల్లింపులను కూడా వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. తారక రామ తీర్ధ సాగర్ కి సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనులు 6 నెలల్లోగా పూర్తి చేయాలని తెలిపారు. కోర్ట్ కేసు ల పై జి.పి తో మాట్లాడి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. తారక రామ తీర్ధ సాగర్ నుండి విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కు తాగు నీరు, భోగాపురం ఎయిర్పోర్ట్ కు నీటి సరఫరా చేయవలసి ఉన్నందున పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి కి సంబంధించి 5167 ఎకరాలను సేకరించ వలసి ఉందని, త్వరగా సేకరణ గావించి అవార్డు లు పాస్ చేయాలని సూచించారు.

ఈ సమావేశం లో ఆర్.డి.ఓ లు సూర్య కళ, అప్పా రావు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు పద్మలత, వెంకటేశ్వర రావు, సుదర్శన దొర, సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర రావు, సంబంధిత ప్రాజెక్టుల ఈ ఈ లు, డి.ఈ లు పాల్గొన్నారు.

# ఆర్టికల్ 370పై సుప్రీం కీలక నిర్ణయం..!

కాశ్మీర్ ప్రజల సమ్మతి లేకుండా పార్లమెంట్ ఆర్టికల్ 370ని రద్దు చేయగలదా..? రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం రాజ్యాంగంపరంగా సరైందేనా..? కోర్టు విచారించనున్నది.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అఫిడవిట్

సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్, లధక్‌లో శాంతికి దారి తీసిందని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా జమ్మూకశ్మీర్ తీవ్రవాదాన్ని ఎదుర్కొంటోందని, దాన్ని అరికట్టాలటే ఆర్టికల్ 370ని తొలగించడమే ఏకైక మార్గమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. నేడు పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు సహా అన్ని అవసరమైన సంస్థలు లోయలో సాధారణంగా నడుస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని, భయం నీడలో బతికిన ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని తెలిపింది.

చివరిసారిగా 2020లో విచారణ..

జమ్మూకశ్మీర్ విభజన, ఆర్టికల్ 370పై దాఖలైన పిటిషన్లపై చివరిసారిగా మార్చి 2020లో సుప్రీంకోర్టులోని ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ విచారించింది. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లను ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్‌కి ఇవ్వాలన్న పిటిషనర్ల వాదనలను అంగీకరించేందుకు నిరాకరించింది. ఆర్టికల్ 370కి సంబంధించిన వివరణతో కూడిన ప్రేమ్ నాథ్ కౌల్ కేసు, సంపత్ ప్రకాశ్ కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం గతంలో వెలువరించిన తీర్పులు పరస్పర విరుద్ధంగా లేవని అప్పటి సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టతనిచ్చింది. అయితే, రాష్ట్రంలో అసెంబ్లీ లేని సమయంలో రాష్ట్రపతి పాలన విధించారని, ఆ తర్వాత ఆర్టికల్ 370ని రద్దు చేయడం ప్రజల ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషన్లు ఆరోపించారు.

# సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు

చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. వివాహ రిసెప్షన్ కోసం కాకినాడ వెళ్లేందుకు పెళ్లి బృందం ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుంది. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా ఈ ఘటన జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. మరణించిన వారిని పొదిలి గ్రామానికి చెందిన అబ్దుల్ అజీజ్(65),అబ్దుల్ హాని(60),షేక్ రమీజా (48),ముల్లా నూర్జహాన్ (58), ముల్లా జానీబేగం(65),షేక్ షబీనా(35),షేక్ హీనా(6)గా గుర్తించారు.తీవ్రంగా గాయపడిన ముగ్గురిని ఒంగోలు ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఎస్పీ మలికా గార్గ్ పరిశీలించారు. మృతురాలు షేక్ రమీజా భర్త చెన్నైలో డీఎస్పీగా పని చేస్తున్నారు. ఆయన బస్సులోకాకుండా కాకినాడకు రైల్లో బయల్దేరి వెళ్లడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

సీఎం జగన్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు తోడుగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో విధ్వంసం

వేల మందికిపైగా అమర్‌నాథ్ భక్తులు చిక్కుకుపోయారు. చందేర్‌కోట్ బేస్ క్యాంపు వద్ద 5,000 మందికిపైగా భక్తులు చిక్కుకున్నారు. భక్తులకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు జాతీయ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తో కలిసి సమష్టి కృషి చేస్తున్నామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రోడ్డు పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. అయితే భక్తులను జమ్మూ నుంచి కశ్మీరుకు పంపించడం లేదని, అమర్‌నాథ్ యాత్రను మంగళవారం తాత్కాలికంగా నిలిపేశామని చెప్పారు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేసినట్లు తెలిపారు.

**హిమాచల్ ప్రదేశ్‌లో విధ్వంసం**

రాష్ట్రంలోని లహౌల్, స్పీతీలలో సోమవారం దాదాపు 300 మంది పర్యాటకులు, ఇతరులు భారీ వర్షాల్లో చిక్కుకున్నారు. వీరిని సురక్షితంగా కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు చెప్పారు. వాతావరణం అనుకూలించిన వెంటనే వారిని విమానాల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలిస్తామన్నారు. ఉణ జిల్లాలోని లాల్సింగి మురికివాడలో చిక్కుకున్న 515 మందిని ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులు, హోం గార్డులు కాపాడారు. అనేక ప్రాంతాల్లో విద్యుత్తు, తాగు నీటికి అంతరాయం కలిగింది. ఈ వరదల వల్ల దాదాపు రూ.3,000 నుంచి రూ.4,000 కోట్ల వరకు నష్టం జరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. రాష్ట్రంలో దాదాపు 800 రోడ్లను మూసివేసినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. 1,255 రూట్లలో బస్సు సర్వీసులను నిలిపేశారు. చండీగఢ్-మనాలీ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సిమ్లా-కిన్నౌర్ రోడ్డుపై బండరాళ్లు, కొండచరియలు పడటంతో వాహనాల రాకపోకలను నిషేధించారు.

**ఉత్తరాఖండ్‌లో రహదారుల మూసివేత**

సోమవారం ఎడతెరిపిలేని వర్షాలు కురియడంతోపాటు కొండచరియలు విరిగిపడటంతో బదరీనాథ్ జాతీయ రహదారి, మరికొన్ని రోడ్లను మూసివేసినట్లు ఉత్తరాఖండ్ అధికారులు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లో భారీ వర్షాల కారణంగా ఎనిమిది మంది మరణించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వాతావరణ పరిస్థితిని సమీక్షించారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని నదుల్లో భారీ వర్షాల వల్ల నదులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

రాజస్థాన్‌లో జన జీవనం అస్తవ్యస్తం

రాజస్థాన్‌లో ఎడతెరిపిలేని వర్షాల వల్ల సాధారణ జన జీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు, రైల్వే ట్రాకులు జలమయమయ్యాయి. ఆసుపత్రుల ప్రాంగణాల్లోకి కూడా నీరు చేరింది. మంగళవారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. జైపూర్‌లో సోమవారం ఏడేళ్ళ బాలుడు ఓ కాలువలో కొట్టుకుపోయాడు. అజ్మీరులో ముగ్గురు, నాగౌర్‌లో ఇద్దరు, టోంక్‌లో ఒకరు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు.

**పంజాబ్‌లో పాఠశాలలకు సెలవులు**

పంజాబ్‌లో జూలై 13 వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. చండీగఢ్‌లో మూడు రోజుల నుంచి రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రోడ్లు జలమయమయ్యాయి. పంజాబ్‌లోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంలో చిక్కుకున్న 910 మంది విద్యార్థులను, మరో 50 మందిని సైన్యం కాపాడింది. హర్యానాలోని చాలా ప్రాంతాలు సోమవారం భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. పంజాబ్, హర్యానాలలో వర్షాల కారణంగా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు.

ఢిల్లీలో వాహనదారులకు సూచన

ఢిల్లీలోని గాంధీ నగర్‌లో ఉన్న పుస్త రోడ్డు ఐరన్ బ్రిడ్జిని మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యమున నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రగతి మైదాన్ సొరంగ మార్గంలో ట్రాఫిక్ కదలికలపై ఆంక్షలు విధించారు. సీ-హెక్సాగాన్, ఇండియా గేట్ సమీపంలో రోడ్డు కోతకు గురైనట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ అంశాలను గమనించి వాహనదారులు, ప్రయాణికులు తమ ప్రయాణాల్లో మార్పులు చేసుకోవాలని సలహా ఇచ్చారు. పాత యమున వంతెనపై రైల్ ట్రాఫిక్‌ను నిలిపేసినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది.

# ఈడీ చీఫ్ పదవీకాలం పొడిగింపు చట్టవిరుద్ధం

ఆయన వయోపరిమితి రిత్యా(60 ఏళ్ల) రిటైర్ కావాల్సి ఉంది. కానీ, కేంద్రం మాత్రం రకరకాల సవరణలు, ప్రత్యేక ఆదేశాలతో ఆయన పదవీ కాలాన్ని మూడుసార్లు పొడిగించింది. ఈ క్రమంలో రాజకీయ దుమారం చెలరేగగా.. మధ్యలో సుప్రీం కోర్టు సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం ఆర్డినెన్స్‌ల వంకతో ఆయన పదవీ కాలాన్ని పొడగిస్తూ వస్తోంది. ఈ క్రమంలో ఇవాళ జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 2020 నవంబర్‌లో మరో ఏడాదికి కేంద్రం పొడిగించగా.. ఆ సమయంలో జస్టిస్ ఎల్ నాగేశ్వరావు నేతృత్వంలోని డివిజన్ బెంచ్ 'పొడిగింపు ప్రత్యేక సందర్భాల్లో.. అదీ తక్కువ కాల వ్యవధితో మాత్రమే ఉండాలని స్పష్టంగా కేంద్రానికి తెలిపింది. అంతేకాదు.. ఎస్‌కే మిశ్రాను ఈడీ చీఫ్‌గా కొనసాగించకూడదని స్పష్టం చేసింది కూడా. అయినప్పటికీ.. 2021 నవంబర్‌లో మరో మూడు రోజుల్లో ఆయన రిటైర్ అవ్వాల్సి ఉండగా.. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్1946 తోపాటు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ యాక్ట్ 2003కి సవరణలు చేస్తూ కేంద్రం ఆర్డినెన్స్‌లు తీసుకురాగా.. అప్పటి రాష్ట్రపతి ఆమోదం లభించింది. దీంతో కేంద్రానికి మరింత బలాన్ని దక్కినట్లయ్యింది. 1997కి ముందు ఈడీ, సీబీఐల డైరెక్టర్ పదవీకాలం నిర్ధిష్టంగా ఉండేది కాదు. కేంద్రం ఎప్పుడు కావాలనుకుంటే.. అప్పుడు తొలగించేది.

ఆ తర్వాత పదవీ కాలం రెండేళ్లు చేశారు.

అయితే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆర్డినెన్స్ 2021 ప్రకారం.. ఐదేళ్ల కాలపరిమితికి పెంచింది. అది ముగిశాక వాళ్ల పని తీరు ఆధారంగా మరో ఏడాది పొడిగించుకోవచ్చు.

అలా కిందటి ఏడాది నవంబర్‌లో మిశ్రాను ఈడీ డైరెక్టర్‌గా మరో ఏడాది పొడిగించిది కేంద్రం. దీంతో మిశ్రా 2023 నవంబర్‌లో రిటైర్ కావాల్సి ఉంది. కానీ.. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు చేసిన సవరణపై తీవ్ర స్థాయిలో రాజకీయపరంగా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. విడివిడిగా ఎనిమిది ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. వీళ్లలో కాంగ్రెస్, టీఎంసీ, తరపున కూడా కొందరు నేతలు ఉన్నారు.

అయితే.. రాజకీయ ప్రయోజనాల కోసమే వాళ్లు కోర్టును ఆశ్రయించారని కేంద్రం కౌంటర్ దాఖలు చేసింది. ఆయా పార్టీలకు చెందిన నేతలు మనీలాండరింగ్ ద్వారా ఈడీ దర్యాప్తు ఎదుర్కొంటున్నారని.. అందుకే కోర్టుకు చేరారని తెలిపింది. ఇక ఇదే ఏడాది ఫిబ్రవరిలో అమికస్ క్యూరి(కోర్టు స్నేహితుడు) కేవీ విశ్వనాథన్.. జస్టిస్ గవాయ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనానికి ఎస్‌కే మిశ్రా బాధ్యతల పొడిగింపు చెల్లదని నివేదించారు. ఇక పిటిషన్లపై అన్ని వర్గాల వాదనలు విన్న జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. మే 8వ తేదీన తీర్పును రిజర్వ్ చేసి ఉంచింది. దఫదఫాలుగా ఎస్‌కే మిశ్రాను ఈడీ చీఫ్‌గా కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ధర్మాసనం.. ఆయన పొడిగింపు చెల్లదని ఇవాళ్టి ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే.. కేంద్రం విజ్ఞప్తి చేయడంతో జులై 31వ తేదీ వరకు కొనసాగవచ్చని మాత్రం పేర్కొంది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నిర్ధారణ చేసే పరీక్షా సామర్థ్యం పెంచాలని ప్రయివేట్ ఆసుపత్రుల నుండి సమాచారము ప్రతి రోజు తెప్పించి జివియంసి మరియు పంచాయతి అధికారులకు సకాలంలో పంపించి డెంగ్యూ, మలేరియా ప్రభావిత ప్రాంతాలలో అధికారులందరూ విస్తృతంగా క్షేత్రపర్యటన నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే నాలుగు నెలల్లో ఆగష్టు నుండి నవంబరు వరకు వారంలో ఐదు రోజులపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు వసతి గృహములనందు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకు స్ప్రేయింగ్ చేపట్టాలని డి.ఇ.ఓ కి సూచించారు. ప్రతి పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో, హాస్టల్స్ లో డెంగ్యూ నివారణ కిట్లను ఏర్పాటు చేయాలని, తద్వారా పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. డెంగ్యు వ్యాధిగ్రస్తులకు పూర్తి చికిత్స అందజేయుటకు సంసిద్ధంగా ఉండాలని కెజిహెచ్, ఏరియా ఆసుపత్రి, అగనంపూడి సి.హెచ్.సి మరియు ఇతర ఆసుపత్రుల వైద్యాధికారులకు ఆదేశించారు.

# పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే

వేశారు.

ఎస్ఐపీబీ ఆమోదించినవి ఇవే..

వైఎస్ఆర్ జిల్లా వేంపల్లెలో 1500మె.వా.హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టు.

హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు

వైఎస్ఆర్, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో సోలార్ ప్రాజెక్టులకు ఆమోదం

విశాఖ జిల్లా అన్నవరంలో మే ఫెయిర్ హోటళ్లు, రిసార్టులకు ఆమోదం

తిరుపతి పేరూరులో హయత్ హోటల్ ఏర్పాటుకు ఆమోదం

విశాఖ జిల్లా అచ్యుతాపురంలో కోకాకోలా కంపెనీ ఏర్పాటుకు ఆమోదం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో సీసీఎల్ ఫుడ్, బెవరేజెస్ కంపెనీ ఏర్పాటుకు ఆమోదం

నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఎడిబుల్ ఆయిల్ తయారీ పరిశ్రమకు ఆమోదం

శ్రీసిటీ వద్ద కోకో బటర్, కోకో పౌడర్, కోకో మాస్ పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం

## శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 32వార్డ్ అల్లిపురం మెయిన్ రోడ్ లో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ రాచపోలమాంబ అమ్మవారి మహోత్సవాలు కిందటి నెల 20 తారీఖు నుండి ఈ నెల 11 తరికు దాకా జరుగుచున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న లివిశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ సందర్భంగా శ్రీ రాచపోలమాంబ అమ్మ వారి చల్లని దీవెనలు, ఆశీస్సులు దక్షిణ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, ప్రజలందరు ధనధాన్యములు కలిగి కుభేరులుగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరిన ఎమ్మెల్యే వాసుపల్లి.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో 32వార్డ్ ప్రెసిడెంట్ మూలే రామిరెడ్డి, 35వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, జెసిఎస్ ఇంచార్జ్ కర్రి నీలకంఠం, మంగపతి రావు, రాములమ్మ, కృష్ణవేణి, బోణి దేవా, బొడ్డేటి ప్రసాద్, బొడ్డేటి కిషోర్, భానుమూర్తి, నీరజ్, రామరాజు ఆలయ కమిటీ సభ్యులు, వందల సంఖ్య లో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్‌ని అరెస్ట్ చేయాలి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : వాలంటీర్లు ఇంటింటి దీపాలు - సంక్షేమ సారథులు ప్రజలు పాలిట సారథులని భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ అన్నారు గత ప్రభుత్వాలు పాలన ఒక ఎత్తు వైసిపి ప్రభుత్వం పాలన ఒక ఎత్తు అనడానికి వాలంటీర్ వ్యవస్థ ఒక నిజరూపం అని,గత ప్రభుత్వాలు లో నిరు పేదలకు ఒక పథకం దక్కాలంటే దళారీ వ్యవస్థ కి లంచం ఇస్తే పనులు జరిగేవి ఒక్కోసారి లంచం ఇచ్చినా అదికారులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి అయినా పనులు జరిగేవి కావు అలాంటి పాలన ను రూపు మాపి వాలంటీర్ వ్యవస్థ ని పెట్టి అర్హత ఉన్న ప్రతీ గడప గడపకు వెళ్ళి వారికి నేరుగా సేవలు అందిస్తున్న సారథులు వాలంటీర్లు కరోనా సమయం లో తల్లి బిడ్డను భర్త భార్యను చూసే పరిస్థితి లేదు అలాంటిది వాళ్ల ప్రాణాలు కు తెగించి వారికి సేవలు అందించారు ఎక్కడో ఇంట్లో ఉండే పవన్ కళ్యాణ్ కి నిరంతరం ప్రజలు మద్య కి వెళ్ళి సేవలు అందించే వాలంటీర్లు అందించే సేవలు కోసం ఎలా తెలుస్తుంది డిల్లీ కి వెళితే డిల్లీ పెద్దలను కలవడానికి 3 రోజులు వరుకూ అపాయింట్మెంట్ దొరకని పవన్ కళ్యాణ్ కి డిల్లీ నిఘా వర్గాలు వాలంటీర్లు వింతంతువులు మరియు మహిళలు డేటా ను అసాంఘిక శక్తుల చేతులకి అందిస్తున్నారని అనడం చాలా అస్యాస్పద విషయమని అన్నారు.

వైసిపి ప్రభుత్వం పెట్టిన వాలంటీ వ్యవస్థ యావత్తు దేశ ప్రధాన తో కలుపుకుని భారతదేశం మొత్తం కొనియాడు తుంటే వైసిపి ప్రభుత్వ సుభిక్షమైన పాలన పై అక్కసు తో ఇలా పిచ్చి ప్రేలాపనలు చేయడం తగదని వాలంటీర్లు మనోభావాలు దెబ్బతినే విధంగా ఏవైతే అనుచిత వ్యాఖ్యలు చేసారో వాటిని వెనక్కు తీసుకుని వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని యెడల వాలంటీర్లు అంతా నిరసనల తో నీకు బుద్ధి చెబుతారని ఆంధ్రా ప్రజలు నీ మాట తీరును నీ నిలకడ లేని బుద్ధి ని రోజూ చూస్తున్నారని నీకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారని అన్నారు.

## సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తాయి



ములగాడ (విజయభాను న్యూస్): మానవసేవే - మాధవ సేవ అని, సేవా కార్యక్రమాలు సంతృప్తిని ఇస్తాయని ప్రముఖ సంఘ సేవకులు నందూరి వెంకట సీతా కుమారి అన్నారు. స్థానిక జ్ఞానాపురంలోని మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో వృద్ధులకు నైటీలను ఆమె పంపిణీ చేస్తూ- ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా వృద్ధులను పేదవారిని ఆదు కోవాలని అన్నారు. అనం తరం వృద్ధుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ ప్రతినిధి సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం వాలంటీర్ స్రవంతి మదర్ థెరిసా వృద్ధాశ్రమ నిర్వాహక సిస్టర్స్ పాల్గొన్నారు.

## వలంటీర్ వ్యవస్థ వల్ల యువతరం నష్టపోయింది



కాకినాడ, విజయభాను న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు వక్రీకరించారని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ అన్నారు. మంగళవారం స్థానిక గోదారిగుంటలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కొంత మంది వలంటీర్లు ఇళ్ళ నుండి సేకరించిన డేటా దుర్వినియోగం చేస్తున్నారని మాత్రమే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు తప్పా వలంటరీ వ్యవస్థను విమర్శించలేదన్నారు. మొదట వలంటరీ వ్యవస్థను విమర్శించింది వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలేనని, ఆరోజు స్పందించని వాళ్ళు ఇప్పుడెందుకని ప్రశ్నించారు. ఉద్యోగులపై నమ్మకం లేకనే వలంటరీ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని మహిళా కమిషన్ కోరిందని, తప్పిపోయిన 14వేల మంది మహిళలు ఇంటికి వెళ్ళి వివరాలు సేకరించండని సూచించారు. తర్వాత కమీషన్ ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇస్తామని వైసీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు మాట విని వలంటీర్లు తప్పుదోవ పట్టొద్దని హితవు పలికారు. రాష్ట్రంలో అంగన్వాడీల నిరసన న్యాయబద్ధమైనదని జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీఎం జగన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టారు. ఆ తర్వాత వలంటీర్లపై వచ్చిన క్లిప్పింగ్స్ ప్రదర్శించారు. పవన్ వలంటీర్ల వ్యవస్థను ఏనాడు కించ పరచలేదని వారిపై అతనికి అపార గౌరవం ఉన్నదని వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా రంటూ నానాజీ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురుపుల్లా శ్రీరాములు, శ్రీను, మురళి, వీరబాబు, చంటి పాల్గొన్నారు.

## నేటి నుంచి డైట్ విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో గల ప్రభుత్వ డైట్ మరియు ప్రైవేటు డైట్ కళా శాలలో 2015-17 నుండి 2018-20 వరకు డిఇఎల్ఈడి కోర్సు చదివి మొదటి సంవత్సరం ఫైనల్ లెసన్ టీచింగ్ ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కాని వారు మరియు ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలను జూలై 12 నుండి 15 వరకు సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు (4పాఠాలు) నిర్వహించ బడును.కాబట్టి ఆయా సంవత్సరాల విద్యార్థులు వారు చదివిన కళాశాలల ప్రిన్సిపాల్ ను సంప్రదించవలెను అని భీమునిపట్నం డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ తెలియజేశారు.అదేవిధంగా 2021-23 రెగ్యులర్ విద్యార్థులు రెండవ సెమిస్టర్ ఫైనల్ లెసన్ టీచింగ్ ప్రాక్టికల్స్ పరీక్షలు జూలై 12 నుండి 15 వరకు నిర్వహించబడును అని ఆయన తెలియజేశారు.

## నేడు శెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో “గడప గడపకు మన ప్రభుత్వం”

అనంతగిరి విజయభాను న్యూస్ : నేడు అనగా బుధవారం తేదీ.12.07.2023 దినము అనంతగిరి మండలం వాలాసి గ్రామ సచివాలయం పరిదిలో గౌరవ అరకు శాసన సభ్యులు శ్రీ శెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో “గడప గడపకు మన ప్రభుత్వం “ కార్యక్రమం నిర్వహించబడును కావున మండలంలో గల వైసీపీ సర్పంచ్ లు ఎమ్పీటీసీలు కార్యకర్తలు హాజరుకావాలని మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## కారుణ్య నియామకం కింద ముగ్గురికి నియామక పత్రాలు



కాకినాడ, విజయభాను న్యూస్ : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబసభ్యులకు సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద ముగ్గురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ముగ్గురిలో ఒకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా, ఇద్దరికి జూనియర్ సహాయకులుగా నియమించినట్లు తెలిపారు. కొత్తగా ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్

### రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ



రాజాం (విజయభాను న్యూస్) : ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉందని వెల్లడించారు. రాజాంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వలంటీర్ల పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం సబబు కాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు విధానపరంగా, సంస్థాగతంగా ఉండాలే తప్ప, ఇటువంటి తప్పుడు వ్యాఖ్యలు సరికాదని అన్నారు.

### కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో లంచం లేకుండా ఏ పని జరగడం లేదు ... అంటూ సాక్షాదారాలతో బయటపెట్టిన బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ

కాకినాడ, విజయభాను న్యూస్ : కాకినాడలో ప్రభుత్వ ఆసుపత్రికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అని మాత్రమే కాకుండా చుట్టుపక్కలన్ని గ్రామాల నుంచి పేద ప్రజలు వచ్చి వైద్యం చేయించుకుంటా ఉంటారు కేవలం ఏ దిక్కులేని పేదలు మాత్రమే ఇక్కడికి వస్తారు అటువంటి వారి దగ్గర కూడా మంచం కావాలంటే డబ్బులు చైర్ ఇవ్వాలంటే డబ్బులు వార్డులోకి పంపాలంటే డబ్బులు ఇలా రకరకాలుగా ఏదో విధంగా డబ్బులు వసూలు చేస్తూనే ఉంటారు కనీసం తినడానికి కూడా తిండి లేని పరిస్థితిలో ఉండే వాళ్ళు ఎంతోమంది వస్తారు అయితే ఈ వీడియోలో ఉన్న మనిషిని మాత్రమే నిందించట్లేదు మొత్తం ప్రభుత్వ ఆసుపత్రి అంతా అలానే ఉంది కాకపోతే ఈమె దొరికింది మిగిలిన వాళ్ళు దొరకలేదు అలానే వాళ్ళు ఏమి దొంగ చాటునవి లంచాలు తీసుకోరు డైరెక్ట్ గానే తీసుకుంటారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### - విశాఖ ఎంపీ ఎం వి వి



గాజువాక (అగనంపూడి ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిర్వహిస్తున్న అగనంపూడి టోల్ ప్లాజాను తక్షణమే తొలగించాలని...

తలారివానిపాలెం రైల్వే ట్రాక్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పాత్ వేని విస్తరణ చేయాలని పలువురు స్థానికులు ఎంపీని కలిసి మంగళవారం వినతిపత్రం అంద జేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఉత్తర నియోజకవర్గంలో టీడీపి ఎమ్మెల్యే గంటా పర్యటన




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆక్కయ్యపాలెం లో మంగళవారం రోడ్ షో నిర్వహించారు.

టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఏమి అభివృద్ధి జరగలేదని, రాష్ట్రం అప్పులపాలు అయ్యిం దన్నారు. భవిష్యత్తు లో టిడిపి అధికారంలోకి వస్తుందని, అభివృద్ధి కి బాటలు చంద్రబాబు నాయుడు చేస్తారని తెలిపారు. టిడిపి నేత లోకేష్ “యువగళం” ను ప్రజలు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండి బాబ్జీ, బొద్దేటి మోహన్, ఇతర ప్రముఖ నియోజకవర్గ టీడీపి నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదాని గంగవరం పోర్ట్ కార్మికుల భిక్షాటన



గాజువాక (విజయభాను న్యూస్) : అదాని గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పోర్టు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పాత గాజువాక జంక్షన్లో కార్మికులు భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు వేతనాలు పెంచాలని...

తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫుట్ పాత్ వ్యాపారుల వద్ద భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో అదాని గంగవరం పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- అనంతగిరి ఎమ్పీడీఓ ఏవి కుమార్

### అనంతగిరి మండలం చిలకల గెడ్డ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం




అనంతగిరి, విజయభాను న్యూస్ : మండలంలో చిలకల గెడ్డ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ, కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన 11 రకాల సేవలు సర్టిఫికెట్లు ప్రజలకు అందించి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరిస్తూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని అన్నారు ఈ సందర్భంగా ఎంపీటీసీ తడబారికి మితుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న మంచి ఆలోచనలతో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని ఆమె కొనియాడారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడబారికి మితుల, లావణ్య, ఆర్.ఐ.నల్లన్న. వి.ఆర్.ఓ శంకర్రావు, వైస్ సర్పంచ్ సోకిల కొండమ్మ, ఏ.పీ.ఓ.అర్జున్, ఐసిడిఎస్ పి.ఓ,సంతోష్ కుమారి,,సూపర్వైజర్ శాంతి ప్రియ,ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వార్డు మెంబర్లు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



విజయభాను

## సంపాదకీయం

### చుక్కలు చూస్తున్న కాయగూరల ధరలు

చుక్కలు చూస్తున్న కాయగూరల ధరలు వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. నెల రోజులుగా అంతకంతకూ పెరుగుతున్న ధరలతో ఏమీ కొనలేక జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. టమాటా, బీన్స్, క్యారెట్, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి సమస్తం రేట్లూ పైపైకే. అక్కడ ఇక్కడ అనే తేడా లేదు. నగరాలు, పట్టణాలు మొదలుకొని గ్రామ సీమల వరకు అంతటా ధరాఘాతమే. టామాటా ధర కిలో పాతిక ముప్పై ఉన్నది కాస్తా అమాంతం వందకు ఎగబాకింది. ఏడాది పొడవునా నలభై యాభై రూపాయలు అమ్మిన కిలో పచ్చిమిర్చి ఎకాయికిన రెండొందల దరిదాపులకెళ్లింది. కిలో అల్లం 350 అమ్మడం కనీవినీ ఎరుగని వింత. చెప్పుకుంటూపోతే కూరగాయల ధరల చిట్టా చాలా పెద్దది. ఇప్పటికే బియ్యం, పప్పు, ఉప్పు, చింతపండు యావత్ పచారీ సరుకుల రేట్లూ కొండెక్కి దిగట్లేదు. సందట్లో సడేమియాలా కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచేసింది. ఈ మంటకు కూరగాయల మంట అదనం కావడంతో పేద, సామాన్య జనాలకు రోజువారీ బతుకు భారమైపోయింది. నీళ్లచారు, కారమన్నానికి సైతం వారు దూరం కావాల్సిన దుస్థితి దాపురించింది.

దక్షిణాదిలో వర్షాభావం, ఉత్తరాదిలో బివర్‌జోరు తుపాను వలన ఉత్పత్తి తగ్గడంతో కూరగాయల ధరలు పెరిగాయన్న వాదన సరికాదు. టమాటా, ఉల్లిపాయల వంటి కొన్నింటి ధరలు జూదాన్ని తలపిస్తుంటాయి. ఆ పంటలు పండించిన రైతులకు ఏడాదిలో ఏనాడూ ధర రాదు. కిలోకు రూపాయి పడ్డ సందర్భాలనేకం. కోత కూలి, రవాణా ఖర్చులు సైతం పడక రైతులు టమాటా, ఉల్లిపాయలను రోడ్లపై పారబోస్తున్న దృశ్యాలు తరచు కనిపిస్తాయి. వినియోగదారులకొచ్చేసరికి కిలో పాతిక ముప్పైకి తగ్గేదే లేదు. కొన్నిసార్లు అసాధారణంగా వంద మార్క్ దాటుతుంది. టమాటా, ఉల్లిపాయలే కాదు ఏ పంట చూసినా ఇదే పరిస్థితి. ఈ వైపరీత్యానికి వ్యాపారులు, దళారీలే కారణం. ఈ మధ్యన రిలయన్స్, అదానీ, ఫ్యూచర్ గ్రూపు వంటి కార్పొరేట్ సంస్థలు మార్కెట్‌ను హస్తగతం చేసుకుంటున్నాయి. అతి తక్కువకు రైతుల నుంచి కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజి గోదాముల్లో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. ఒకేసారి ధరలు పెంచేసి దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు సుముఖంగా లేవు. పైగా ఆ యా సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలు రద్దయ్యాయి కనుక సరిపోయింది. లేకుంటే రైతులు, వినియోగదారులు ఇంకెంత క్షోభించేవారో !

ఇటు రైతులు ఇటు వినియోగదారులు నష్టపోతున్న నేపథ్యంలో రెండు పక్షాలనూ ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రభుత్వం సరైన సమయంలో తగిన విధంగా స్పందించనందున రైతులు, ప్రజలు ట్రేడర్ల సట్టా వ్యాపారానికి సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వం రాగానే మార్కెట్ ఇంటెలిజెన్స్, మద్దతు ధరలు అన్నా ఆచరణలో అదేమీ లేదు. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, చట్ట వ్యతిరేక రవాణా వేటిపైనా విజిలెన్స్, కంట్రోలు లేకనే వ్యాపారులు రెచ్చిపోతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అంతా అయిపోయాక కొన్ని చర్యలు చేపట్టి చేతులు దులుపుకోవడం సర్కారుకు రివాజైంది. టమాటా ధర వంద అయ్యాక తీరిగ్గా రైతు బజార్లలో యాభైకి అమ్మిస్తానంటోంది. ఒక మనిషికి రోజుకు ఒక కిలో ఇస్తున్నారు. దానికీ ఆధార్ కార్డు నిబంధన పెట్టారు. అన్ని రైతు బజార్లలో ఇస్తున్నారా అంటే అదీ లేదు. కేరళలో వామపక్ష ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకొని రైతుల నుంచి కూరగాయలు సేకరించి సంచార మార్కెట్‌ల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు అందిస్తోంది. రైతు, వినియోగదారు ఇద్దరినీ ఆదుకుంటోంది. ప్రభుత్వ జోక్యం పెరిగితే వ్యాపారులు దిగొస్తారు. ఈ పని మన దగ్గర జరగట్లేదు. ధరల స్థిరీకరణ నిధి ఏమైందో తెలీదు. రైతు, వినియోగదారు ఇద్దరి రక్షణకూ భరోసా కల్పించే చర్యలను ప్రభుత్వం చేపడితేనే ధరలు అదుపులోకి వస్తాయి. లేకుంటే ప్రజలకు అధిక ధరల పెను భారం తప్పదు.

# రాష్ట్రంలో అభివృద్ధి దిశగా పారిశ్రామిక రంగం

- సీఎం అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం
- ఓబెరాయ్ హోటల్ల శంకుస్థాపనతో టూరిజం అభివృద్ధి
- వరదల్లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపీ విజయసాయిరెడ్డి

అమరావతి (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్ కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. టెక్నోడోం, (టీవీ యూనిట్) వర్చువల్ ఇమేజ్ సంస్థలకు శంకుస్థాపన, టెక్నోడోం (వాషింగ్ మెషీన్ యూనిట్), ఛానల్ ప్లే సంస్థలతో ఎంఓయూలు, కొప్పర్తిలో అల్ డిక్సన్ నూతన యూనిట్ ప్రారంభం వంటివి రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి పరుగులు తీస్తోందనడానికి సాక్ష్యాలని ఆయన అన్నారు.

**సీఎం అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం....**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం జరిగిందని అన్నారు. జీఐఎస్ (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) లో చేసుకున్న ఎంఓయూల గ్రౌండింగ్ దిశగా చర్చ జరిగిందని, ఇప్పటికే



59 భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, రూ.3,39,959 కోట్లు పెట్టుబడులు వాస్తవరూపంలోకి వచ్చాయని అన్నారు. అదే విధంగా మరిన్ని ప్రాజక్టులకు గ్రీన్ సిగ్నల్ లభించిందని అన్నారు.

**ఓబెరాయ్ హోటల్ల శంకుస్థాపనతో టూరిజం అభివృద్ధి.....**

7 స్టార్ రేటింగ్ గల ప్రఖ్యాత ఒబెరాయ్ గ్రూప్ హోటల్లు విశాఖపట్నం, తిరుపతి, గండికోటలో నిర్మాణం కానుండడంతో రాష్ట్రంలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిచే శంకుస్థాపన జరిపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వేల సంఖ్యలోని స్థానికులకు ఉద్యోగాలు లభించడంతో పాటు టూరిజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

**వరదల్లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి...**

ఉత్తర భారతదేశంలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదలకు 61 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని విజయసాయి రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 39 ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల ఏర్పడటానికి ప్రధాన కారణాలను అన్వేషించి వాటికి పరిష్కార మార్గాలు వెతకాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు

- ప్రభుత్వ సేవలు త్వరితగతిన ప్రజలకు అందుబాటు
- 92 వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్ కుమార్

గోపాలపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఉదయం జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు ఆధ్వర్యంలో జీవీఎంసీ 92 వ వార్డు పరిధిలో గోపాలపట్నం హై స్కూల్ గ్రౌండ్, కంపరపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ డెయిరి చైర్మన్ మరియు ఏపీ ఏం.ఎస్.ఏం. ఈ.డి.సీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. ప్రజలు కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగే దానికి స్వస్తి పలుకుదాం అన్నారు. ధ్రువ పత్రాలు విషయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడద నే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా 100 శాతం మంది అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయ, జివిఎంసి జోనల్ కమిషనర్ ఎం.ఎం నాయుడు, ఏపీడి శ్రీరాం, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.





## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు పెరగాలి

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జూలై 11 : చిన్న కుటుంబం చింతలులేని కుటుంబమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిస్తున్నాయని, ఆ దిశగా వైద్యులు, సిబ్బంది కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వనరుల మాదిరిగానే దేశ ఆర్థికాభివృద్ధి లో మానవ వనరుల ప్రాముఖ్యం ఎక్కువని జనాభా తక్కువ ఉన్న దేశాల్లో జీవన ప్రమాణాలు ఎంతో మెరుగ్గా ఉంటాయని అన్నారు.ప్రపంచ జనాభా 800 కోట్లు ఉండగా ఒక్క భారతదేశంలో 142 కోట్లు మంది ఉన్నారని దీన్నిబట్టి భారత్ భవిష్యత్తు లో జనాభా నియంత్రణ కు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జనాభా నియంత్రణ అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా గ్రహించి ముందుకు వచ్చి జనాభా నియంత్రణకు కృషి చేయాలని కోరారు.25 నుండి 60 ఏళ్ల లోపు వయస్సు వారు 60 శాతం మనదేశంలో ఉన్నారని వీరందరికీ పని కల్పించి మానవ వనరులను సక్రమంగా వాడుకోవటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.చైనా తరహాలో రోజు రోజుకూ పెరుగుతున్న జనాభా నియంత్రణ కు భారత్ అడుగులు వేయాలన్నారు.ప్రపంచంలో భారత్ అగ్రగామి దేశం గా ఎదుగుతుందని భవిష్యత్తు లో ఆర్థిక సూపర్ పవర్ గా నిలుస్తుందని అన్నారు.ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, ఉద్యోగాల నైపుణ్యం కోసం జనాభా నియంత్రణ అత్యవసరమని దీని ప్రభావం ఆర్థికాభివృద్ధిపై స్పష్టంగా పడతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి, ఉప వైద్య ఆరోగ్య అధికారిణి బి. అనురాధ, డి.పి.ఆర్.ఓ కె.బాల మాన్ సింగ్ లకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఏడు రోడ్ల కూడలి వద్ద అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ర్యాలీ అనంతరం స్థానిక వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో డి.యఎం అండ్ హెచ్ ఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు అనుకున్నంత స్థాయిలో జరగడం లేదన్నారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మినహా మిగిలిన చోట్ల జరగడం లేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ప్రోత్సహించడంలో ఉత్తమ సేవలు అందించిన వారికి నగదు పారితోషికం ఉంటుందని, అలాగే జిల్లాకు మంచి పేరు వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై వైద్యులు, సిబ్బంది తమ పరిధిలో కుటుంబ నియంత్రణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసక్టమీ,ట్యూబెక్టమీలపై దృష్టిని సారించాలని, వేసక్టమీ ఆపరేషన్ చాలా సులభతరమని వివరించాలన్నారు.

అనంతరం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించడంలో ఉత్తమ సేవలు అందించిన పి.హెచ్.సి కొత్తూరు పి.దీపికా, పి.హెచ్.సి గుప్పిడిపేట, టి. శ్రావణి, పి. హెచ్. సి నౌపడ పి. సతీష్ కుమార్ ఒక్కొక్కరికి రూ.5వేలు చప్పున ప్రోత్సాహక బహుమతితో పాటు సర్టిఫికేట్లను బహూకరించారు. అలాగే ఎస్.ఓ, వి.రామ నాగేశ్వరావు, రిమ్స్ వైద్యధికారిణి డా. జ్యోతిర్మయి, నరసన్నపేట ఏరియా అసుపత్రి డా. ప్రతిభ, పొన్నాడ పి. హెచ్. సి వైద్యులు డా. ఎన్. శేషగిరి జ్ఞాపికతో పాటు సర్టిఫికేట్లను బహూకరించారు. అదేవిధంగా ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన అవని స్కూల్ అఫ్ నర్సింగ్, విజయా నర్సింగ్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

ఈ సమావేశంలో ఉప వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. అనురాధ,డిసిహెచ్ భాస్కర రావు, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ, సమాజ సేవకులు మంత్రి వెంకట స్వామి, ఏ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 230 కిలోల గంజాయి పట్టివేత

### ఐదుగురు నిందితుల అరెస్టు

మూసాపేట, : గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులను కూకట్‌పల్లిలో మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్దనుంచి 230 కిలోల గంజాయి, రవాణాకు వినియోగించిన రెండుకార్లు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కూకట్‌పల్లి పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్‌రావు, కూకట్‌పల్లి ఏసీపీ చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. పాతబస్తీ కిషన్‌బాగ్‌కు చెందిన ఎండీ అఖిల్(26) గంజాయి రవాణాకు వాహనాలను అద్దెకు ఇస్తాడు. ఇందులో భాగంగానే జహీరాబాద్‌కు చెందిన అర్జున్‌కు తన ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ద్వారా గంజాయి రవాణా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇదిలా ఉండగా.. మియాపూర్‌కు చెందిన హుడేకర్ విజయ్(27), మహ్మద్ అల్లావుద్దీన్ (22), అజిత్ వంశీ(24) ఒక ముఠాగా ఏర్పడి గంజాయి రవాణా చేస్తుంటారు. ఎండీ అఖిల్, అర్జున్ సూచన మేరకు ఈ ముఠా సభ్యులు ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ నుంచి జహీరాబాద్‌కు రెండు ఇన్నోవా కార్లలో గంజాయిని రవాణా చేస్తున్నారు. కూకట్‌పల్లి, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేయడంతో పాటు 230 కిలోల గంజాయి, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సురేందర్‌గౌడ్, డీఐ వెంకటేశం, అడ్మిన్ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితానికి కలిసికట్టుగా పయనిద్దాం

### -రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు యెరుకోల-

శ్రీకాకుళం : పర్యావరణ పరిరక్షణకు రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మిగిలిన స్వచ్ఛంద సంస్థలతో కలిసి ముందుకు పయనిస్తోందని, ముఖ్యంగా అంతర్జాతీయ వాకర్స్ సంస్థలతో నడిచి ముందుకు వెళ్తామని రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యెరుకోల మురళీమోహన్ అన్నారు.మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా రోటరీ బాధ్యతలు చేపట్టిన మురళీమోహన్ కు వాకర్స్ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం సుందరీకరన కు అగ్రతాంబూలమిస్తామని అన్నారు.

నాగావళి నది పూర్తిగా కలుషితం అయ్యిందని దీని పరిరక్షణ మనందరి ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి బాటలు వేసే కార్యక్రమంలో వాకర్స్ సంస్థల సహకారాన్ని తీసికుంటామని మురళీమోహన్ అన్నారు.సర్వమానవ ఆరోగ్యమతో పాటు సర్వజీవ సేవల్లో ఉండాలని ఆయన హితవుపలికారు. వాకర్స్ ఇంటర్నేషనల్ తరహాలో రోటరీ క్లబ్ సేవలు విస్తృతం చేస్తామని అన్నారు. వనసంరక్షణకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని మురళీమోహన్ పిలుపునిచ్చారు.. కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణం కోసం మనమంతా కలిసికట్టుగా పోరాటాలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# న్యాయబద్ధంగా 26 వేలు జీతం ఇవ్వాలి

**- 3 సంవత్సరాల టిఏ డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్**
**- కనీస భీమా ధీమా ఏది..? చనిపోతే భరోసా ఉందా..?**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : కనీస వేతనం 26,000 జీతం సుప్రీం కోర్టు నిబంధనల మేరకు అమలు చేయాలంటూ అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అబీద్ సెంటర్లో మానవహారం చేస్తూ ప్లకార్డులు చేతబూని నినాదాలు చేపట్టారు.ఏఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు జెవి సత్య నారాయణమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి ఉంటుందని హెచ్చరిక జారీ చేశారు. వారి న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కరించకపోవడం శోచనీయమని తెలిపారు. మూడు సంవత్సరాలుగా టిఏ డిఏ బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి అంగన్వాడీ కేంద్రాలను నెట్టుకు రావలసిన దుస్థితి నెలకొందన్నారు. ఏ నెలా కూడా ఒకటో తేదీకి జీతాలు అందే పరిస్థితి లేదన్నారు. అంగన్వాడీ కార్యకర్త విధుల్లో చనిపోతే కనీసం వారిని పట్టించుకునే నాధుడు కరువయ్యా రన్నారు. రిటైర్మెంట్ సమయంలో కనీసం ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వ పింఛను మంజూరు చేసే విషయంలో కూడా చాలా అన్యాయం ఎదుర్కొంటు న్నామన్నారు.




ప్రభుత్వ పథకాలు విషయంలో వివక్షత కొనసాగుతుందన్నారు. కార్యక్రమం లో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం అప్పలరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు రొంగల సత్య, వరలక్ష్మి, ఆశాజ్యోతి, కృష్ణవేణి, నవర మణి, చిన్నారి, రొంగల పాలెం సత్య, తదితరులు అధిక మంది కంటే పైగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

# ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



భీమునిపట్నం: విజయభాను న్యూస్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి.అనురామ అధ్యక్షత వహించగా ముఖ్య ఉపన్యాసకులుగా వ్యవహరించి కళాశాల ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ అధిపతి డాక్టర్ ఎం రమణ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా 16% గా ఉందని జనాభా పెరుగుదల అంచనాలకు మించి పెరగడం వలన వనరులు కొరత ఏర్పడి ఆర్థిక అసమానతలతో పాటు నిరుద్యోగ సమస్య అధికమై తద్వారా భారతదేశ వృద్ధిరేటుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరిస్తూ, అధిక జనాభా వలన భవిష్యత్తులో ఎదుర్కొనే అనేక సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎం రాజేశ్వరరావు మాధురి ఆర్ ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ పీవోలు డాక్టర్ సి హెచ్ జ్యోతి ,డాక్టర్ ఎస్.అప్పల నాయుడు మరియు ఎస్. శ్రీను, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను విద్రోహ శక్తులుగా పవన్ పోల్చడం దారుణం



గాజువాక (విజయభాను న్యూస్): టీ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో వై సి పి రాష్ట్ర మహిళా కార్యదర్శి గంగులూరు రోజరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో ఆత్మీయులకు సేవలాందించిన వాలంటీర్లును జనసేన అధ్యక్షులు ప్యాకేజి స్టార్ కళ్యాణ్ సంఘ విద్రోహ శక్తులతో పోల్చడం దారుణమని అన్నారు. రాష్ట్రములో వాలంటీర్లలో సుమారు లక్ష తొబై వేల మంది మహిళా వాలంటీర్లు తో పాటు రాష్ట్ర మహిళలు అందరినీ అవమాన పరచినట్లే అన్నారు. ఇంత మంది మహిళా వాలంటీర్లు సాటి మహిళలకు చేటు ఎందుకు చేస్తారని అన్నారు. కోవిడ్ మహమ్మారి విరుచుకుపడ్డ వేళ బాధితులకు వద్దకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులే వెనకాడినా వాలంటీలరు మానవత్వంతో సేవా భావంతో పని చేసి సేవలను అందించిన వాలంటీరలును నిరాదారమైన ఒక ఉన్మాదిలా చౌకబారు నిందలు చేయుటం పవన్ సైకోయిజ్మం, శాడిజం బయటపడుతుందని అన్నారు. ఒక సిద్ధాంతం లక్ష్యం లేకుండా రాష్ట్ర ప్రజల శాంతి భద్రతులకు విగతం కలిగేలా అల్లర్లు సృష్టించే ల వారహి లారీ పై మాట్లాడడం పిచ్చి ఎక్కువైందని, వీధి కుక్కల తిరుగుతున్న పిచ్చివాడిని వెంటనే బందించి పిచ్చి ఆసుపత్రి కీ తరలించాలని అన్నారు.

అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను ధగ్ధం చేసారు. ఈ కార్యక్రమం లో మార్డుపూడి పరదేశి, ఈగలపాటి యువశ్రీ,గోందేశీ శ్రీనివాస్ రెడ్డి,ధర్మాల శ్రీను,సంపంగి ఈశ్వర్ రావు, ఎన్నేటి రమణ,పిట్టా రెడ్డి, కాకినాడ పెంటరావు, బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ, పాము రామశాస్త్రి, మలకలపల్లి వెంకటేష్, గొర్సు రామ లక్ష్మి,ఉమా,కాంద్రేగుల కనక లక్ష్మి,విమల తొమస్,ఒమ్మి ఈశ్వరి,టేకేటి శ్రీను, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు ప్రతిపాదన

**బస్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి బొత్స**



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు

రాజాం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ, రాజాం బస్ స్టేషన్ నిర్మాణానికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సుమారు రూ.కోటి, 48 లక్షల ఖర్చుతో, 1.42 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫ్లాట్ ఫారాలతో ఈ నూతన బస్ స్టేషన్ ను నిర్మించనున్నామని వెల్లడించారు. రోజుకు 126 బస్సులు, సుమారు 450 ట్రిప్పులు వేసే ఈ బస్ స్టాండ్ ద్వారా, ప్రతిరోజూ దాదాపు 25 వేలమంది రాకపోకలు సాగిస్తున్నారన్నారు. బస్ స్టేషన్ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ గా పేర్కొన్నారు. రాజాంలో బస్ డిపో ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ కూడా సుముఖంగా ఉన్నారని వెళ్ళడించారు. బస్ స్టేషన్, డిపో ఒకే చోట ఉంటే సౌకర్యంగా ఉంటుందని సూచించారు. దీనికోసం సుమారు 3 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపి బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్సి పాలవలస విక్రాంత్, ఏపీఎస్ ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమల రావు, చైర్మన్ మల్లిఖార్జున రెడ్డి, జోనల్ చైర్మన్ బంగారమ్మ, విజయనగరం జోన్ ఈడి సి రవికుమార్, మూడు జిల్లాల ప్రజా రవాణా అధికారులు ఏ.విజయ్ కుమార్, కె.వెంకటరావు, సిహెచ్ అప్పల నారాయణ, డిపో మేనేజర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన "యువగళం" పాదయాత్ర నేటితో 2000 కిలోమీటర్ పూర్తైన సందర్భంగా నేడు లితెలుగుదేశం పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయితీ కేంద్రంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు గారు కాశీపట్నం మాజీ సర్పంచ్ సిరగం దేముడు గారు పద్మపురం మాజీ సర్పంచ్ మహదేవ్ తెదేపా నాయకులు భీమరాజు, అంగరయ్య, మహేష్, దేముడు, భీమన్న, నాగరాజు తదితరులు కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.**





# శాకంబరీ దేవిగా పోలమాంబ



సాలూరు, విజయ భాను న్యూస్ : పార్వతీ పురం మన్యం జిల్లా మక్కువ మండలం సంబర గ్రామంలో పవిత్ర గోముఖి నదీ తీరాన వెలసిన ప్రముఖ ఇలవేల్పు, కోరిని కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఉత్తరాంధ్ర ప్రాంత గిరిజన ఆరాధ్య దేవత శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి ఆలయములలో శాఖాంబరి ఉత్సవములు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఆషాడ మాసం సందర్భంగా శాఖాంబరి అవతారంలో మంగళవారం అలం కరించారు. సుమారు 40 వివిధ రకాల కూరకాయలతో శ్రీ పెద్ద పోలమాంబ అమ్మ వారిని, చదురుగుడి పోలమాంబ అమ్మవారిని, మరియు వనంగుడి శ్రీ పోలమాంబ అమ్మవారిని మరియు మండపాలను గుడిలోనూ ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరిం చడం జరిగి నది. తదుపరి ప్రముఖ రుత్విక్కులచే ప్రత్యేక పూజలు జరపబడినవి. అమ్మవార్లను దర్శించుకోవడానికి గ్రామ ప్రజలు తోపాటు విశాఖ పట్నం శ్రీకాకుళం జిల్లాల నుండి అత్యధికంగా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించు కుని ఆనందం వ్యక్తం చేసిరి. శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి ఆలయంలో మొట్టమొదటిసారిగా శాఖాంబరి ఉత్సవములు జరపడం చాలా విశేషం. భక్తులు అందరూ శ్రీ అమ్మవారి నామస్మరణం జై పోలమాంబ జై జై పోల మాంబ అంటూ పులకించి పోయారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తుల యావన్మందికి ఉచిత ప్రసాదములు పంపిణీ చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పూడి దాలినాయుడు, కమిటీ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ, భక్తులకు అన్ని సౌకర్యాలు దగ్గరుండి చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గుమస్తా మురళి, ఆలయ ఆశాదీలు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తయిన భవనాలను నెలాఖరులోగా ప్రారంభించాలి

**- రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ - రాజాం నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష**



సమీక్షిస్తున్న మంత్రి బొత్స సత్యన్నారాయణ

రాజాం (విజయభాను న్యూస్) : బిల్లులు ఇప్పించే బాధ్యత పూర్తిగా మాదే. వెంటనే పనులు ప్రారంభించి, పూర్తైన భవనాలును ఈనెలాఖరులోగా ప్రారం భించాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. రాజాం నియోజకవర్గంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలపై నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశాన్ని రాజాంలో మంగళవారం నిర్వహించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల నిర్మాణంపై ముందుగా సమీక్షించారు. వాటి నిర్మాణ ప్రగతిని ఆయా శాఖల అధికారులు మంత్రికి వివరించారు. సిమ్మెంటు, ఇసుక సరఫరాపై, పెండింగ్ బిల్లులపై మంత్రి ఆరా తీశారు. సిమ్మెంటు సరఫరా, న్యాయ వివాదాలపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం, జలజీవన్ మిషన్ పనులు, రాజాంలో రహదారి విస్తరణ పనుల ప్రగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుందన్నారు. వీటికి బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పూర్తయిన భవనాలన్నిటినీ ఈ నెలాఖరులోగా యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు. కొత్త భవనాల్లోనే సచివాలయాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న భవనాల పనులను సెప్టెంబరులోగా పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా బిల్లులు పెండింగ్లో లేవని అన్నారు. రాజాం రోడ్ల విస్తరణ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో రహదారుల తనిఖీ నిర్వహించి, రెండు రోజుల్లోగా సమగ్ర నివేదికను తమకు అందజేయాలని ఆదేశించారు. జలజీవన్ మిషన్ కు సంబంధించి కొత్త ఎస్ఎస్ఆర్ రేట్లతో అంచనాలను రూపొందించి, టెండర్లు పిలవాలని మంత్రి సూచించారు. అంతకుముందు ఎంపి బెల్లాన చంద్రశేఖర మాట్లాడుతూ, రాజాం నియోజకవర్గం విజయనగరం జిల్లాలో విలీనం అయిన తరువాత, అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధులంతా అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని చెప్పారు. రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తునే, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగా పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టారని, రహదారులు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని అన్నారు. ఈ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఎంఎల్ఏ కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం జెడ్పి వైస్ చైర్మన్ జగన్ మోహనరావు, ఆర్డిఓ ఎం.అప్పారావు, జిల్లా అధికారులు, నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గొర్లి వాని పాలెంలో జగనన్న సురక్ష





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ పరవాడ మండలం గొర్లివాన్నిపాలెం గ్రామంలో సచివాలయం వద్ద గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొని దీని లో భాగంగా 11 రకాల సేవలు యూజర్ ఛార్జి లు లేకుండా ఉచితంగా కుల, ఆదాయ, జనన, మరణ, ఎఫ్ ఎం సి, ధ్రువీకరణ పత్రాలు, కొత్త రేషన్ కార్డ్, హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్ మరియు అనేక సేవల లో దరికస్తూ చేసుకున్న దరికాస్తుదారులకు ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతుల మీదుగా పత్రాలు ను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో అరుహులైన కుటుంబాలకు మేలు చెయ్యడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ మరియు వాలంటరీ వ్యవస్థను ప్రారంభించి నూతన శకానికి నాంది పలికిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అన్నారు. జగనన్న సురక్ష పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడం. ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్లను మరియు పథకాల విషయంలో ఉన్న ఇబ్బందులను వాలంటీర్ల ద్వారా సచివాలయాలకు చేరవేసి వీలైనంత తొందరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలకు చేరుకోవడం కోసం గడపగడపకు కార్యక్రమం, మా నమ్మకం నువ్వే జగన్ వంటి పథకాలను ప్రారంభించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం యొక్క లబ్ధిదారులను గుర్తించి తనతమ భేదం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. ప్రతినెల 1వ తారీఖున వాలంటీర్ల ద్వారా అవ్వ తాతలకు పెన్షన్ కానుక అందిస్తున్నారని ఇది ఒకటే కాకుండా అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, చేయూత, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ మొదలైన పథకాలను నేరుగా లబ్ధిదారుల వద్దకే వచ్చి చేరుతున్నాయని అన్నారు. ఇంతకు ముందులాగా లబ్ధిదారులు వ్యయప్రయాసలకు ఓర్చి వివిధ కార్యాలయాలు చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పాయని దీనికి మనమందరం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞులై ఉండాలని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, గొర్లివాన్నిపాలెం ఉప సర్పంచ్ రామరావు, పరవాడ ఎమ్మార్వో కనకరావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, వై.సి.పి నాయకులు అంజిరెడ్డి, బొద్దపు చిన్నారవు, భాస్కర్, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, బొంది అచ్చిబాబు, ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 36 గంటల అంగన్వాడీ నిరసన దీక్షకు మద్దతు తెలిపిన

## అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు




అనంతగిరి, విజయభాను న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ ప్రాంగణంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన అంగ న్వాడీ కార్యకర్తల, ఆయాల కోరికల దినం సంధర్భంగా 36 గంటల పాటు జరిగిన నిరసన కార్య క్రమంలో రెండవ రోజు పాల్గొని మద్దతు తెలిపిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు. ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికుల 10,11తేదిల్లో జరిగిన 36 గంటల నిరసన ప్రదర్శన కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 2023-24 వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల 26 లక్షల మంది అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లతో పాటు కోటి మందిగా ఉన్న స్కీం వర్కర్లకు ప్రయోజనం జరగలేదు.ఐసిడిఎస్ కి నామమాత్రంగా 20,263.07 కోట్ల నుండి 20,554.31కోట్లకు బడ్జెట్ పెంచినప్పటికి పెరుగుతున్న ధరలతో ఇది ఏ మాత్రం సరిపోవడం లేదు రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి తెలంగాణ కన్నా పెంచిన జీతాల కంటే ఎక్కువగా ఇస్తామన్న హామీలు నీటి మీద రాతలుగా మిగిలాయి. మన రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంటు చేస్తమన హామీలు అంగన్వాడిలకు ఇచ్చిన హామీల్లో ఎందుకు తప్పించరని అడుగుతున్న కార్మికులకు కనీస వేతనాలు 26000/ రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని,300 జనాభ దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని అమ్మ ఒడి,రైతు భరోషా, చేయూత,, ఆసార ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేసి కార్మికుల హక్కులపై దాడులు చేస్తున్నారు రానున్న ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను చరమగీతం పాడి సాగనంపలని కార్మికుల పక్షాన పోరాడుతున్న నాయకులను అసెంబ్లీ,పార్లమెంటులకు పంపించాలని కార్మికులను పిలుపునివ్వడం జరిగింది.?

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కల్లవతి,వెంకటలక్ష్మి జిల్లా నాయకులు సొనబారికి పోతురాజు,కిల్లో.మోస్య,భగత్ రామ్,శంకర్ రావు,సుందర్ రావు,పి.మంజుల అంగన్వాడి వర్కర్లు,ఆయాలు వందల సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేశారు·

# యువగళం పాదయాత్రతో యువత భవిష్యత్తు : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : యువగళం పాదయాత్ర మంగళవారం కావలి నియోజకవర్గం కొత్తపల్లె వద్ద 2000 కిలోమీటర్ల మైలు రాయిని దాటిన శుభ సందర్భంగా.153 రోజులకే 4 వేల కిలోమీటర్లు లక్యంగా సగభాగం దూరాన్ని పూర్తి చేసిన లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి తెదేపా పార్టీ కార్యాలయం నుండి రాజాం బొబ్బిలి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కోండ్రు మాట్లాడుతూ యువతలో చైతన్యం పెంచేందుకు సీఎం జగన్ రెడ్డి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు మహిళలు. మైనారిటీలు. అణగారిన వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యువతను చైతన్యం పరుస్తూ అలుపెరుగని లోకేష్ పాదయాత్ర రాష్ట్రానికి భవిష్యత్తు గా నిలుస్తుందన్నారు. సీఎం జగన్ నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నేడు మాటతప్పి మడం తిప్పా రన్నారు.యువ నేత నారా లోకేష్ యువగళంతో వైసీపి పార్టీలో వెన్నులో వణుకు మొదలైందని అన్నారు.ఈ సీఎం అసమర్థ పాలనలో యువత ఉద్యోగ.ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతూ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.నారా లోకేష్ నేటికి 53 అసెంబ్లీ నియోజకవర్గాలలో 135 మండలాలు, 1,297 గ్రామాల మీదుగా యాత్రచేసి. 5రచ్చబండ కార్యక్రమాలు. 49 బహిరంగ సభలు.118 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారన్నారు. వివిధవర్గాల ప్రజల నుంచి 2,895రాత పూర్వక వినతిపత్రాలు లోకేష్ స్వీకరించారని.ఇప్పటి వరకు యువనేత లోకేష్ సుమారు 30లక్షల మంది ప్రజలను కలుసుకొని చర్చించటం.వారిని ఉద్దేశించి ప్రసంగించటం చేశారని కోండ్రు తెలిపారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మాత్రమే కాకుండా.సామాన్య ప్రజానీకానికి సైతం ఒక భరోసా కల్పించటంలో లోకేష్ సఫలీకృతులయ్యారన్నారు.నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు రాజకీయాలకు ఒక హుందాతనాన్ని పవిత్రతను చేకూరిస్తే ఇప్పుడదే బాటలో లోకేష్ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక మహాయజ్ఞంలా కొనసాగిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో లోకేష్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా 22,283 కిలోమీటర్ల పొడవున బిటి రోడ్లను మెరుగు పరచి దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించారు.మరో 4,286 కిలోమీటర్ల పొడవున నూతన రహదారుల నిర్మాణాన్ని చేపట్టారన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి.విద్యావంతులైన యువతకు ఆధునిక అవసరాలకు తగిన విధంగా నైపుణ్య శిక్షణ ఇప్పించారన్నారు.ఉద్యోగం లభించే వరకు వారందరికీ నిరుద్యోగ భృతి అందజేశారని కోండ్రు గుర్తుచేశారు. యువనేస్తం పథకం ద్వారా దాదాపు 5 లక్షలమంది ఉద్యోగాలు కల్పించిన ఘనత లోకేష్ కే చెల్లిందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమర్థంగా అమలు జరిపి.గ్రామీణ ప్రాంతాలలో పనులు కల్పించటం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపొంది నచారన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం అమలయిన మొదటి పది జిల్లాలలో 8 జిల్లాలు ఆంధ్రప్రదేశ్ లోనివే కావటం విశేషం అని. మంత్రిగా రూ.10వేల కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచారని లోకేష్ సమర్థతను నిదర్శనంగా చెప్పవచ్చని లోకేష్ ను అభినందించారు.యువగళం పాదయాత్ర తో రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోం దన్నారు. ప్రభుత్వం అధికార దుర్వినియోగం తో అణచి వేసే ప్రయత్నం చేస్తున్నా ఏమాత్రం కృంగకుండా ముందుకు సాగి పోతుండటం టిడిపి శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు.

# ఓటర్ లిస్టులను పరిశీలించిన

## రెండో వార్డ్ కార్పొరేటర్



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం జి.వి.యం.సి. రెండో వార్డ్ పోలింగ్ బూత్ నెంబర్ 155 మరియు156 లో కార్పోరేటర్, గాడు చిన్నికుమారిలక్ష్మి ఆధ్వర్యములో ఓటర్ లిస్టు వెరిఫికేషన్, డబల్ ఓటర్లు, డెత్ ఓటర్లు , వలస వెళ్లిన వారు, ఫేక్ ఓటర్స్ ని గుర్తించారు. మరియు ఓటర్ హౌసు మ్యాపింగ్ చేశారు.

ఈ కార్యక్రమం లో టిడీ పి నాయకులు గాడు అప్పలనాయుడు, జీరు సత్యం రెడ్డి, సరగడ గోపిరెడ్డి చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పల రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

# 23న రాజకీయపార్టీ ఆవిర్భావం

- ప్రజా సంక్షేమ ధ్యేయంగా మేనిఫెస్టో
- పార్టీ వ్యవస్థాపకుడు రామచంద్ర యాదవ్ వెల్లడి



కాకినాడ (విజయభాను న్యూస్) : ఈ నెల 23వ తేదీన విజయవాడ బి గుంటూరు రహదారిలో ఉన్న నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఆ రోజున నూతన రాజకీయ పార్టీని ఆవిర్భావం చేస్తునట్లు పార్టీ వ్యవస్థాపకుడు బోడే రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. పార్టీ విధి విధానాలను వివరిం చేందుకు సలహాలు తీసుకునేందుకు రాష్ట్రం లోని అన్ని జిల్లాలు పర్యటన చేస్తున్నామని అందులో భాగంగా సోమవారం కాకినాడకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో రామచంద్ర మాట్లాడుతూ సుమారు 70 ఏళ్ల కాలం నుంచి పేద, బడుగు, బలహీన వర్గాలను కొన్ని రాజకీయ కుటుంబాలకు చెందిన పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని వారి వల్ల ఎటువంటి బాగోగులు జరగలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, సహజ వనరులు వంటివి దోపిడీ చేస్తున్నట్లు చెప్పారు వైసిపి, టిడిపి పార్టీలకు బుద్ధి చెప్పాలని ధ్యేయంతో ఈ నెల 23వ తేదీన పార్టీ పేరు జెండాను ప్రకటిస్తామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన వల్ల ఉపాధి పోయి కరువు విళయతాండవం చేస్తుందని పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి పారిపోతున్నారన్నారు. నీటిపారుదల, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రం వెనుకబాటు పడిందని చెప్పారు.

అందరి అభిప్రాయాలను సేకరించి త్వరలో వాటిని మేనిఫెస్టోలో చేర్చుతామని రామచంద్ర తెలిపారు. అంతకుముందు పార్టీ ఆవిర్భావ సభకు సంబంధించి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కుండల సాయికుమార్, చొల్లంగి వేణుగోపాల్, నురుకుర్తి వెంకటేశ్వరరావు, మాసుమేను గంగాధర్రావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాలు తక్షణమే అందించాలి

## సిబ్బంది ఆందోళన....



యానాం, విజయభాను న్యూస్ : నియోజకవర్గంలో కోపరేటివ్ స్టోర్స్ సేల్స్ మేన్స్ గా పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం (కోపరేటివ్ సంస్థ) 30 నెలలుగా జీతాలు అందించక పోవడంతో మంగళవారం ఆందోళన చేపట్టారు స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపం లోని ప్రాన్స తిప్ప వాటర్ ట్యాంకు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సిబ్బంది మాట్లాడుతూ కోఆపరేటివ్ సంస్థ తమకు 30 నెలలుగా జీతాలు అందించడం లేదని దీని కారణంగా తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గత కొంతకాలంగా అధికారులు, నాయకులు వేతనాలు అందిస్తా మంటూ మాటలు మాత్రమే చెప్పుకుంటూ వచ్చారని వేతనాలు మాత్రం అందించ లేదన్నారు తక్షణమే తమకు వేతనాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ తక్షణమే కట్టాలని, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, లిక్కర్ స్కాం నిందితులపై చర్యలు చేపట్టి విచారణ అనంతరం వచ్చిన సోమ్ముని రికవరీ చేసి ఆ లక్షలాది రూపాయలు అధికారులు మాకు వేతనాలు అందించాలని కోరారు యధావిధిగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు, బియ్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.కోఆపరేటివ్ స్టోర్స్ సేల్స్ మాన్స్ కి హెల్పర్లుగా పనిచేస్తున్న వారిని తక్షణమే గుర్తింపు కలిగించాలని తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని దీక్షా శిబిరం వద్ద సిబ్బంది మాట్లాడారు.

అదేవిధంగా యానం ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చెల్లి గోపీనాథ్ దీక్ష శిబిరం వద్ద సిబ్బందికి మద్దతు ప్రకటించి వారి డిమాండ్లు పరిష్కరించే వరకు ఎంప్లాయిస్ యూనియన్ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు

# పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మ దహనం

**కాకినాడ :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఏలూరు సభలో వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ వద్ద వాలంటీర్లు ధర్నా నిర్వహించి పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తక్షణమే పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## 'ఖుషీ' సెకండ్ సింగిల్ ప్రోమో



హీరో విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం 'ఖుషీ'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకుంది. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ఇప్పటినుంచే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లు ప్రకటిస్తూ సినిమాపై అంచనాలు నెలకొల్పుతున్నారు. తాజాగా ఖుషీ సెకండ్ సింగిల్ ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. 'ఆరాధ్య ...' అంటూ సిద్ శ్రీ రామ్ గాత్రం వింటుంటే ఊహల్లో తేలిపోతున్నట్లు అనిపిస్తుంది. శివ నిర్వాణ సాహిత్యం అందించాడు. ఈ పాట ఫుల్ సాంగ్ జూన్ 12న రిలీజ్ కానుంది. కాశ్మీర్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## పొగడ్తల్లాగే విమర్శల్నీ స్వీకరిస్తా



"నేను చేస్తున్నది ఇండి పెండెంట్ మ్యూజిక్ కాదు. ఓ సంగీత దర్శకుడిగా సినిమా కోరుకున్నదే నేను ఇవ్వాలి. 'బ్రో' మనసుల్ని కదిలించే ఓ మంచి చిత్రం. అందుకు తగ్గట్టుగానే సంగీ తం అందిస్తున్నా" అన్నారు తమన్."నేను చేస్తున్నది ఇండి పెండెంట్ మ్యూజిక్ కాదు. ఓ సంగీత దర్శకుడిగా సినిమా కోరుకున్నదే నేను ఇవ్వాలి. 'బ్రో' మనసుల్ని కదిలించే ఓ మంచి చిత్రం. అందుకు తగ్గట్టుగానే సంగీతం అందిస్తున్నా" అన్నారు తమన్. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్‌ల 'బ్రో' ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ.

ఈమధ్యే 'బ్రో' పాట విడుదలైంది కదా. స్పందన ఎలా వచ్చింది?

అన్ని సినిమాల్లోలాగా ఇందులో మాసీగా సాగే పాటలు చేయలేం. మార్కండేయ పాటని సామెతల రూపంలోనే చెప్పాలి తప్ప, ఐటెమ్ పాటలాగా చేయలేం. కథకి ఉన్న పరిధులకు తగ్గట్టే స్వరాలు సమకూర్చా. స్పందన విషయానికొస్తే... కొంతమందికి నచ్చింది, కొంతమందికి నచ్చలేదు. అంత ఎక్కువగా అంచనాలు పెట్టుకుంటే ఎలా? పెద్ద పాటలు చేయాలనే ఆశ నాకూ ఉంటుంది. కానీ ఆ అవకాశం ఉండాలి కదా? ఒక అభిమానిగా సంతోషంగానే ఉంటుంది. కానీ అభిమానుల నుంచే ఒత్తిడి ఉంటుంది. అయినా ఒత్తిళ్లని స్వీకరించడం అలవాటైంది. 25 ఏళ్ల అనుభవం నాకు చాలా నేర్పింది. 2014లో 13 సినిమాలకి పనిచేశా. అన్నీ అలా వచ్చి పడ్డాయి. ఈ ప్రయాణంలో 'బ్రో' సినిమాకి పనిచేయడం ఓ భిన్నమైన అనుభవం

# డబుల్ ఇస్మార్ట్ ప్రారంభం



నాలుగేళ్ల కిందట వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మంచి రికార్డు సృష్టించింది. లవర్ బారు పాత్రలతో మెప్పించిన రామ్ అప్పుడు యాక్షన్ మోడ్‌లో కనిపించాడు. ఇక లైగర్ ఫలితంతో సైలెంట్ అయిన పూరీ జగన్నాథ్ కొన్ని రోజుల కిందట ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ తీస్తున్నట్లు చెప్పి సర్‌ప్రైజ్ చేశాడు. దీనికి డబుల్ ఇస్మార్ట్ అంటూ పేరు కూడా పెట్టేశాడు. తాజాగా ఈ సినిమా ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. దీనికి సంబంధించిన ఫోటోలు మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ సీక్వెల్ సినిమాను కూడా పూరీ స్వీయ నిర్మాణంలో చార్మితో కలిసి రూపొందిస్తున్నాడు. దీనిలో రామ్‌కు జోడీగా మీనాక్షి చౌదరి నటించనుంది. ఇక ఈ సారి మరింత మాస్‌గా, గ్రాండ్ స్కేల్‌లో పాన్ ఇండియా సినిమాగా డబుల్ ఇస్మార్ట్‌ను తెరకెక్కిస్తున్న చిత్రబృందం వెల్లడించింది.

## ఆరు భాషల్లో మాట్లాడతాను.. హైదరాబాద్‌లో అయితే ఇలా పలకరిస్తా..: రష్మిక



నటి రష్మికకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. సోషల్ మీడియాలోనూ 38 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక సమయం దొరికినప్పుడల్లా రష్మిక అభిమానులతో ఆసక్తికర విషయాలు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఓ సినిమా షూటింగ్ మధ్యలో నెటిజన్లతో ముచ్చటించింది. వాళ్లు అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానాలు చెప్పింది.

'మీకు ఇష్టమైన ప్రదేశం ఏది..' అని అడగ్గా.. 'కర్ణాటకలోని కూర్గ్‌లో ఉన్న మా ఇల్లు అంటే ఎంతో ఇష్టం' అని చెప్పింది. అలాగే తాను ఆరు భాషల్లో మాట్లాడగలదని తెలిపింది. హైదరాబాద్‌లో వాళ్లతో మాట్లాడేటప్పుడు మాత్రం 'నమస్తే.. బాగున్నారా' అని పలకరిస్తానని చెప్పింది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో మాట్లాడి అందరినీ అలరించింది. తన వృత్తి అంటే తనకెంతో ఇష్టమని.. దాన్ని ఎంతో ప్రేమిస్తున్నట్లు తెలిపింది. ఇక తనకు నచ్చే ఆహారం కొరియన్ ఫ్రైడ్ చికెన్ అని రష్మిక చెప్పింది.సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం రష్మిక మూడు భారీ ప్రాజెక్ట్‌లలో నటిస్తోంది. ప్రపంచమంతా ఎదురుచూస్తోన్న 'పుష్ప2'లో శ్రీవల్లిగా అలరించనుంది. అలాగే బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ కు జోడిగా 'యానిమల్' లో నటిస్తోంది. సందీప్ వంగా రూపొందిస్తోన్న ఈ పాన్ ఇండియా మూవీ డిసెంబర్ 1న విడుదల కానుంది. వీటితో పాటు మొదటిసారి 'రెయిన్ బో' అనే లేడి ఓరియంటెడ్ సినిమాలోనూ నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## 'బేబీ'.. నాకు తెలిసిన వాళ్ల కథలా ఉంది - అనసూయ



ఆనంద్ దేవరకొండ వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రం 'బేబీ సాయి రాజేశ్ దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈసినిమా ట్రైలర్‌పై తాజాగా నటి అనసూయ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నటీనటుల సంభాషణలు గుండెల్ని పిండేసేలా ఉన్నాయన్నారు.

"మీ సెలబ్రేషన్స్‌లో ఆలస్యంగా జాయిన్ అయ్యాను. సాయిరాజేశ్‌ని చూస్తుంటే గర్వంగా ఉంది. ట్రైలర్ నాకెంతో నచ్చేసింది. ఒరిజినాలిటీ, హృదయాన్ని తాకేలా ఉన్న మాటలు చూస్తుంటే.. నాకు తెలిసిన వాళ్ల కథ లాగే అనిపిస్తుంది. ఈసినిమా చూసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా. ఆనంద్ చాలా ఇంటెన్స్‌గా నటించారు. ఎన్నో ఏళ్ల నుంచి శ్రమించి ఎస్‌కేఎన్ నిర్మాతగా ఈ స్థాయికి వచ్చారు. చిత్రబృందం మొత్తానికి నా అభినందనలు" అని ఆమె రాసుకొచ్చారు. జులై 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

### బేబీ.. ఫ్రెష్ అప్రోచ్ ఉన్న లవ్ స్టోరి - హీరో విరాజ్ అశ్విన్



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్యలు కలిసి నటించిన మూవీ బేబీ. కలర్ ఫోటో లాంటి నేషనల్ అవార్డ్ సినిమాను ప్రొడ్యూస్ చేసిన సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది. ఇక ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. జూలై 14న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంలో తన పాత్ర విశేషాలు తెలిపారు హీరో విరాజ్ అశ్విన్

- ఈ సినిమాలో నా పాత్ర పేరు విరాజ్. తొలిసారి నా రియల్ నేమ్ క్యారెక్టర్ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఆనంద్, వైష్ణవి, నా పాత్రలు చాలా సహజంగా ఉంటాయి. రియల్ వరల్డ్ తో కనెక్ట్ అయినట్లు బిహేవ్ చేస్తుంటాయి. నేను కాలేజ్ స్టూడెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను.

# మహావీరుడు ప్రీ రిలీజ్ ఈవెంట్

కోలీవుడ్ నటుడు శివకార్తికేయన్ నటించిన చిత్రం మహావీరుడు. మడోన్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 14వ తేదీన తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ కమ్ముల, అనుదీప్, అడివి శేష్ తదితరులు హాజరయ్యారు.



# 'బ్లడ్ అండ్ చాక్లెట్' ఆడియో విడుదల




దర్శకుడు శంకర్ సొంతంగా ప్రొడక్షన్స్ ప్రారంభించి ఎస్ పిక్చర్స్ బ్యానర్ పేరుతో ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ లాంటి సినిమాలు నిర్మించగా అవన్నీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అదే పంథాలో డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్‌లో మొదటి సారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ సినిమాను రూపొందించారు. దీనికి వసంత బాలన్ ఈ సినిమా దర్శకత్వం వహించారు. అర్జున్ దాస్ హీరోగా, దుశారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ఆడియోను డైరెక్టర్ శంకర్ తాజాగా విడుదల చేశారు. ఇక ఈ సినిమాకి జీవీ ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదల కానుంది. తెలుగులో ఎస్‌ఆర్‌డిఎస్ సంస్థ విడుదల చేయనుంది. ఈ సినిమాలో వనితా విజరు కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు.

# బంగ్లాపై టీమిండియా ఘన విజయం



ఢాకా వేదికగా బంగ్లాదేశ్-టీమిండియాల మహిళల క్రికెట్ జట్ల మధ్య ఇవాళ రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాపై టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన టీమిండియా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 95 పరుగులు మాత్రమే చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో సుల్తానా ఖాతూన్ 3 వికెట్లతో రెచ్చిపోగా.. ఫాతిమా ఖాతూన్ 2, మరూఫా అక్తెర్, నమిద అక్తెర్, రబెయా ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును దాటలేకపోయారు. ఓపెనర్ షఫాలీ వర్మ చేసిన 19 పరుగులే టాప్, సహా స్మృతి మంధన (13), యస్తిక భాటియా (11), దీప్తి శర్మ (10), అమన్‌జోత్ కౌర్ (14) రెండంకెల స్కోర్లు చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు హర్మన్‌ప్రీత్ కౌర్ డకౌట్ కాగా.. జెమీమా రోడ్రిగెజ్ (8), హర్లీన్ డియోల్ (6) నిరాశపరిచారు. అనంతరం 96 పరుగుల లక్ష్య చేదనలో బంగ్లా జట్టు 20 ఓవర్లలో 87 పరుగులకే ఆలౌటయ్యింది. నిగర్ సుల్తానా 38 పరుగులు టాప్ స్కోర్ కాగా సమీమా 5, శాంతి రాణి 5 , ముర్షిదా ఖాతూన్ 4, మోని 4 , షోరమ్ 7, నహిదా 6 , రబియా ఖాన్ 0, సుల్తానా ఖాటూన్ 0, ఫాహిమా ఖాతూన్ 0, మారుఫే 0 నిరాశపరిచారు. కాగా భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, షఫాలీ వర్మ 3, మిన్ను మణి 2, బారెడ్డి అనూష 1 వికెట్ తీసుకున్నారు.

# యువ క్రికెటర్లకు పెద్దపీట

**- ధావన్.. టీమిండియా ఓపెనర్లు చోటు కష్టమే! - ఆసియాకప్ జట్టు కెప్టెన్‌గా యశ్ ధుల్**



చైనాలోని హాంగ్జూ వేదికగా జరిగే ఆసియా క్రీడల్లో యువ క్రికెటర్లకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ టీమిండియా బ్యాటర్, విశ్లేషకుడు ఆకాశ్ చోప్రీ చెప్పుకొచ్చాడు. సోమవారం ఓ యూట్యూబ్ ఛానల్ మాట్లాడుతూ.. ఆసియా క్రీడలు జరిగే సందర్భంలోనే భారత్‌లో ఐసిసి వన్డే ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా యువ క్రికెటర్లతో కూడిన పురుషుల జట్టును పంపాలని బిసిసిఐ పంపడం ఖాయమని, సీనియర్ ఓపెనర్ శిఖర్ ధావన్‌కు మరోసారి మొండిచెయ్యి దక్కనుందని ఆయన చెప్పుకొచ్చాడు. ఆసియాకప్ పురుషుల జట్టులో కొత్త ముఖాలకు అవకాశం దక్కనుందని, సీనియర్ క్రికెటర్లు, ఓపెనర్లను కాదని బిసిసిఐ సెలెక్షన్ కమిటీ ఈసారి యువ క్రికెటర్లకు పెద్దపీట వేయడం ఖాయమన్నారు. అండర్-19 జట్టు కెప్టెన్ యుశ్ ధుల్ కెప్టెన్‌గా, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ ఓపెనర్లుగా ఎంపిక కానున్నారన్నాడు. ఆ తర్వాత తిలక్ వర్మ, సాయి సుదర్శన్ మిడిలార్డర్ బ్యాటర్స్‌గా ఎంపికవుతారని ఆయన చెప్పుకొచ్చాడు. ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ ఓపెనర్ల రేసులో ఉన్నారని, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లి మిడిలార్డర్ బ్యాటర్స్‌గా కొనసాగుతారన్నాడు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంతో భారతీయ నేవీ అవగాహన ఒప్పందం




ఆంధ్రవిశ్వవిద్యాలయం (**విజయభాను న్యూస్**) : ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపయుక్తంగా ఇంటర్న్ షిప్ లను అందించే దిశగా ఇండియన్ నేవీతో ఆంధ్ర యూనివర్సిటీ అవగాహన ఒప్పందం చేసుకుంది మంగళవారం ఏయూ పాలకమండలి సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూవిసి ఆచార్య పి. వి. జి. డి. ప్రసాద్ రెడ్డి సమక్షంలో నేవెల్ డాక్యార్డ్ అడ్మిరల్ సూపరిండెంట్ రియల్ అడ్మిరల్ సంజయ్ సాధు, AVSM, NM ఇండియన్ నేవీ , ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్లు సంతకాలు చేశారు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ,ఇన్స్ట్రుమెంటేషన్ ,మెరైన్ ఇంజనీరింగ్ ,నేవల్ ఆర్కిటెక్చర్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన ,నైపుణ్యాల పెంపొందించే దిశగా నావెల్ డాక్యార్డ్ ప్రత్యేకమైన ఇంటర్న్ షిప్ ను అందించనుంది విద్యార్థులను ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాల నుంచి ఎంపిక చేసి ఈ ఇంటర్న్ షిప్ లో భాగస్వాములను చేయాలని ప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ సంవత్సరం విద్యార్థులకు జరిగిన ప్రాంగణ నియామకాలలో కోర్ కోర్సులను అభ్యసించిన మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ , ఇన్స్ట్రుమెంటేషన్ విభాగాల విద్యార్థులు భారీ వేతనాలతో ఉద్యోగ అవకాశాలను సాధించారని విసి ప్రసాద్ రెడ్డి తెలిపారు కోర్ సబ్జెక్టులను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు లభించడం భారీ వేతనాలను సైతం పొందడం జరుగుతుందని అన్నారు ప్రస్తుతం చేసుకుంటున్న ఫలితంగా విద్యార్థుల్లో ప్రత్యక్ష అవగాహన నైపుణ్యాలు మరింత మెరుగవుతాయని తద్వారా వారికి రానున్న కాలంలో అవకాశాలు మరింత విస్తృతం అవుతాయని అన్నారు. ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులను మరింత నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడు తుందని ఆయన అన్నారు. సదస్సులో ఏయూ రెక్టర్ ఆచార్య కే సమత, ప్రిన్సిపాల్ ఆచార్య జి శశిభూషణరావు, ఆచార్య ఎస్.కె బట్టి, అకాడమిక్ డీన్ ఆచార్య ఎన్ కిషోర్ బాబు, అకాడమిక్ సెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజ, పలువురు విభాగాధిపతులు మరియు భారత నావికాదళానికి చెందిన మరికొందరు సర్వీస్ అధికారులు. అనూప్ మీనన్, జనరల్ మేనేజర్ (HR), Cmde. ఆర్ వెంకటేశ్వరన్, అదనపు జనరల్ మేనేజర్ (HR), కెప్టెన్ సుబ్రతో మండల్, డిప్యూటీ GM (QA) పాల్గొన్నారు.

# భారత నౌకాదళంతో గీతం ఎమ్ఓయు

## ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతన పరిజ్ఞానంపై శిక్షణ



సాగర్‌నగర్ (**విజయభాను న్యూస్**) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడానికి ముఖ్యంగా ఇంటర్న్‌షిప్‌లు, వివిధ ప్రాజక్టులలో పనిచేయడానికి అవకాశం కల్పించేందుకు భారత నౌకాదళం ముందుకు వచ్చింది. ఈ మేరకు నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరెంటెండెంట్ రియర్‌అడ్మిరల్ సంజయ్‌సాధు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌తో కలిసి మంగళవారం తేది: 11-07-2023న అవగాహన ఒప్పందం (ఎమ్ఓయు) పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా రియర్‌అడ్మిరల్ సంజయ్‌సాధు మట్లాడుతూ స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జాతి నిర్మాణంలో భారత నౌకాదళం తన వంతు పాత్రగా యువతకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. గీతంతో గల అనుబంధం దృష్ట్యా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఇంటర్న్‌షిప్‌ల ద్వారా మార్గదర్శకం చేస్తామన్నారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతంను ప్రణాళికాయుతంగా తీర్చి దిద్దుతున్నామని భారత నౌకాదళం వంటి ప్రతిస్టాత్మక సంస్థల సహకారం గీతం కు అవసరమన్నారు.

గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ ఎస్.వంశీకృష్ణ, నేవల్ డాక్‌యార్డ్ అధికారులు, కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు లక్ష్యాలను అధిగమించాలి

## - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున




విశాఖపట్నం, విశాఖపట్నం (**విజయభాను న్యూస్**) : ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న వ్యవసాయ, ఎస్‌హెచ్జి బ్యాంక్ లింకేజ్, రాష్ట్ర ప్రభుత్వ స్కీములు అయినా నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు, ఏపీ టిడ్కో ఇండ్లు తదితర రంగాలకు లక్ష్యం మేరకు అందరు బ్యాంకర్లు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున బ్యాంకర్లు, జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రుణ ప్రణాళిక నాల్గవ త్రైమాసికం అమలు , సాధించిన ప్రగతిపై బ్యాంకర్లతో డి సి సి / డి ఎల్ సి ఆర్ సమావేశం జివిఎంసి కమీషనర్ సాయి కాంత్ వర్మ తో కలిసి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గత త్రైమాసిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, సాధించిన ప్రగతిని లీడ్ బ్యాంకు మేనేజర్ వి.శర్మ జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మొత్తం రుణ ప్రణాళిక లో మార్చ్ 2023 నెలాఖరు నాటికి రూ.70,769 కోట్లు పంపిణీ తో 266 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల నిమిత్తం రూ.3,999 కోట్లు లక్షానికి గాను రూ.5,554 కోట్లతో 139 శాతం , ప్రాధాన్య రంగాలకు సంబంధించి రూ.13,758 కోట్ల లక్ష్యానికి గాను రూ. 16,629 కోట్లు పంపిణీ తో 121 శాతం, అప్రాధాన్యతా రంగాలకు రూ.12,876 కోట్ల లక్ష్యానికి గాను రూ. 54,140 కోట్లు రూపాయలతో 420 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% పన్ను.. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం

దిల్లీ: ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందేలపై ఎట్టకేలకు నిర్ణయం వెలువడింది. బెట్టింగ్ మొత్తంపై 28 శాతం జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో మంగళవారం జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆయా రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలను నిర్మలా సీతారామన్ మీడియాకు వెల్లడించారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై తొలుత ముఖ విలువ మీద పన్ను వేయాలా? గేమింగ్ ఆదాయంపై పన్ను వేయాలా? ప్లాట్‌ఫామ్ ఫీజు మీద మాత్రమే పన్నువేయాలా? అనేది మంత్రుల బృందం చర్చించింది. అయితే, మొత్తం విలువ మీద పన్ను విధించాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. నైపుణ్యానికి సంబంధించిన ఆటైనా, డబ్బుల పందెంతో ఆడే ఆటైనా ఆన్‌లైన్ గేమ్‌లకు 28 శాతం జీఎస్టీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే, క్యాన్సర్ ఔషధం దినుటక్సిమాబ్ (కార్జిబా)తో పాటు అరుదైన వ్యాధులతో బాధపడే రోగులు దిగుమతి చేసుకునే ఆహారంపై జీఎస్టీ మినహాయించాలని కౌన్సిల్ నిర్ణయించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రైవేటు కంపెనీల ఉపగ్రహ ప్రయోగ సేవలనూ జీఎస్టీ నుంచి మినహాయిస్తున్నట్లు తెలిపారు. సినిమా హాళ్లలో విక్రయించే ఆహారం, పానీయాలపై పన్ను 18శాతం కాకుండా 5శాతం విధించడంతో పాటు అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటు జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

## పెరుగు బజార్ రోడ్డు పనులు పరిశీలించిన జివిఎంసి కమిషనర్



అనకాపల్లి (విజయభాను న్యూస్) : స్థానిక పెరుగు బజారు నుండి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలోని 81, 83 వార్డుల పరిధిలో చింతా వారి వీధి, పూల్ బాగ్ రోడ్డు, పెరుగు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు, జివిఎంసి డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాలలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్యతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయానికి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ మార్పు చేసేందుకు స్థల పరిశీలన జరిగిందని, స్థలం జీవీఎంసీ ఆధీనంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్ ను తరలించడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లో చెత్త ఎంత సేకరిస్తున్నారు, అలాగే కాపులప్పాడ డంపింగ్ యార్డ్ కు ఎంత చెత్త తరలిస్తున్నారని ప్రధాన వైద్యాధికారిని ఆరా తీశారు. నగర సుందరీకరణ లో భాగంగా అనకాపల్లి జోన్ మొత్తం స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో ప్రథమ స్థానం వచ్చేందుకు అధికారులు విశేష కృషి చేసి, నగర పౌరులను చైతన్యవంతులను చేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ కు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. నూకాంబిక అమ్మవారి మందిరం నుండి పూల్ బాగ్ జంక్షన్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాలని, అలాగే అమ్మవారి గుడి వెనక కాలనీకి రోడ్లు, కాలువలు మంజూరు చేయాలని, రాజీవ్ గాంధీ స్టేడియంలో విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, స్టేడియం ఫ్లోర్ మరమ్మత్తులు మొదలైన పనులు చేయడంతో పాటు గౌరీ పరమేశ్వరి పార్క్ పర్యవేక్షణ లేనందున పార్కును పర్యవేక్షించేందుకు పర్యవేక్షకుడిని ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయన స్పందిస్తూ స్వతరణమే అవకాశం ఉన్న పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ, మిగిలిన పనులు అంచెలంచలగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ఎస్.వి.రమణ, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన్రావు, కార్యనిర్వహక ఇంజనీర్ చిరంజీవి ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వెళ్లే వారికి అలర్ట్.. పలు తేదీల్లో ఈ రైళ్లు రద్దు

హైదరాబాద్: తిరుపతి కి రైళ్లలో ప్రయాణానికి సిద్ధమవుతున్న ప్రయాణికులకు అలర్ట్. తిరుపతి రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్, మౌలికవసతుల అభివృద్ధి పనులు జరుగుతుండటంతో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. కాజీపేట, చెన్నై, అరక్కోణం నుంచి తిరుపతికి రాకపోకలు సాగించే ఎనిమిది రైళ్ల రాకపోకలను పలు తేదీల్లో దాదాపు నెల రోజుల పాటు రద్దు చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. అలాగే, హైదరాబాద్, కడప, విశాఖపట్నం, పుదుచ్చేరి, చెన్నై సెంట్రల్, చామరాజనగర్, రామేశ్వరం, కదిరిదేవరపల్లి, గుంతకల్, హుబ్బళ్లి, విల్లుపురం, పూర్ణ, భువనేశ్వర్, హౌవ్‌డా నుంచి తిరుపతికి రాకపోకలు సాగించే పలు రైళ్లను ఈ కింద చార్ట్‌లో పేర్కొన్న తేదీల్లో రేణిగుంట-తిరుపతిబీ పాకాల-తిరుపతి మధ్య పాక్షికంగా రద్దు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే, కాచిగూడ-మదురై, తిరువనంతపురం-హజ్రత్‌నిజాముద్దీన్, ఎర్నాకుళం-హజ్రత్ నిజాముద్దీన్, హతియా-బెంగళూరు వెళ్లే పలు రైళ్లను మెల్పక్కం వద్ద మళ్లించనున్నట్టు అధికారులు తెలిపారు.


# 8వ దక్షిణ భారత వాడొక్కై కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ఆవిష్కరణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అల్ ఇండియా వాడొక్కై కరాటే డో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జూలై 16వ తేదీ న మద్రిపాలెం అంబేద్కర్ ఇండోర్ హాల్ విశాఖపట్నంలో జరగబోవు 8వ దక్షిణ భారత కరాటే పోటీల ట్రోఫీ ని మంగళవారం వైకాపా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో 14వ వార్డ్ కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు, డ్రాగన్ ఫోర్స్ ప్రెసిడెంట్ మరియు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, సౌత్ ఇండియా వాడొక్కై కరాటే సంఘం అధ్యక్షులు చిగురుపల్లి సతీష్ కుమార్, ఏపీ వాడో కై కరాటే దో అసోషియేషన్ అధ్యక్షుడు కే శివ గణేష్, వైస్ ప్రెసిడెంట్ బి వంశీ, వాసుదేవరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ,జె గౌరీశంకర్, కే వినయ్, గోవర్ధన్ సాయి,రాజేశ్వరి,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు

## జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం జూలై 11:- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నిక బరిలో 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం ఆయన స్థాయి సంఘం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్ వేసిన వారిలో శరగడం రాజశేఖర్, గంధం శ్రీనివాసరావు, గోడి విజయలక్ష్మి, పిసిని వరలక్ష్మి నరసింహం బల్ల శ్రీనివాసరావు, పిల్ల మంగమ్మ, బొమ్మిడి రమణ, నొల్లి నూకరత్నం, ముక్కా శ్రావణి, ఉరుకూటి నారాయణరావు, కోడిగుడ్ల పూర్ణిమ, అక్రమాని పద్మ, గుడ్ల విజయ సాయి, బల్లా లక్ష్మణరావు, పీలా లక్ష్మీ సౌజన్య, భూపతిరాజు సుజాత, కంటిపాము కామేశ్వరి, బట్టు సూర్యకుమారి, చల్లా రజిని, మద్దెల రామలక్ష్మి ఉన్నారన్నారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ల స్క్రూట్నీ జరుగుతుందని తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, 19వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com